ANN తెలుగు
Follow: @ANNTELUGU
31-05-2025
# మహా పత్రిక
శనివారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 178 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM

టాప్ న్యూస్

## హరీష్‌కు కీలక బాధ్యతలు?


- కేటీఆర్ -కవిత పంచాయితీతో కేసీఆర్ నిర్ణయం
- ఎర్రవెల్లి ఫాంహౌస్‌లో గులాబీ బాస్‌తో హరీశ్ రావు మంతనాలు

03

## ఇదీ సంపాదనంటే..


- 24 గంటల్లో రూ.13600 కోట్లు
- ప్రపంచాన్ని షేక్ చేస్తున్న లబుబు

03

## వాస్తవాల ప్రాతిపదికన పథకాలు తీసుకొస్తాం


- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క
- బేంగంపేటలోని సెస్‌లో యంగ్ లైవ్స్ రౌండ్-7 నివేదిక విడుదల

03



# పదేండ్ల సినిమా పండుగ
## అందరికీ పంచేశారు

బాహుబలి నుండి బలగం దాకా.. మహర్షి నుండి మహానటి దాకా
దశాబ్ది ఉత్తమ చిత్రాలకు అవార్డుల పంట
బాలయ్య, మణిరత్నం, విజయ్ దేవరకొండలకు అవార్డులు
2014-2023ల మధ్య అవార్డులు తేల్చేసిన తెలంగాణ సర్కార్
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అభినందనల వెల్లువ

పదేండ్ల పెండింగ్ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం తేల్చేసింది. 2014 నుంచి 2023 వరకు గద్దర్ అవార్డులను సినీ నటుడు మురళీమోహన్ శుక్రవారం ఉదయం వెల్లడించారు. 2014 సంవత్సరానికి గాను ఉత్తమ తొలి చిత్రంగా రన్ రాజా రాన్ ఎంపికైంది. బాలకృష్ణకు ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు వరించింది. నటుడు విజయ దేవరకొండకు కాంతారావు అవార్డు దక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ ప్రత్యేక శ్రద్ధతో సినిమా పరిశ్రమ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవార్డులకు మోక్షం లభించింది.
- మహా, హైదరాబాద్

వివరాలు 2లో



# కవిత.. తగ్గేదెలే
## బీఆర్ఎస్‌ను కాపాడేందుకే నా ప్రయత్నం

ఎట్టిపరిస్థితుల్లో బీజేపీలో విలీనం కానియ్య
అదే నా తపన.. అదే నా టార్గెట్
మంచిర్యాల జిల్లాలో కవిత సంచలన వ్యాఖ్యలు
కవిత ఎపిసోడ్ టీకప్పులో తుఫానే మంత్రి పొంగులేటి
బండి సంజయ్‌ని తొలగించింది అందుకే టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్
బీజేపీలో ఇంటిదొంగలంతా ఒక్కటయ్యారు రాజాసింగ్ ఫైర్

వివరాలు 2లో



## బండి సంజయ్‌ని తొలగించింది అందుకే

కవిత నిజాలు బయటపెడుతోంది
బీజేపీ, బీఆర్ఎస్ రహస్యంగా కుమ్మక్కయ్యాయి
హరీష్, ఈటల భేటీ అయ్యారు, కేసీఆర్ తో మాట్లాడారు
పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు

వివరాలు 2లో



## టీ కప్పులో తుపాన్

కవిత ఎపిసోడ్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
కవిత నోరు విప్పాలి, వాస్తవాలు ప్రజలకు చెప్పాలన్న మంత్రి

వివరాలు 2లో



## మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి

కవిత వ్యాఖ్యలపై రఘునందన్ ఫైర్

వివరాలు 2లో

# మిస్ వరల్డ్ ఫైనల్స్‌కు రంగం సిద్ధం

నేటి సాయంత్రం హైటెక్స్‌లో అంగరంగ
## వైభవంగా తుది పోటీలు

- హాజరవనున్న సీఎం రేవంత్ రెడ్డి సహా ప్రముఖులు
- న్యాయనిర్ణేతలుగా సోనూ సూద్, మానుషి చిల్లర్, సుధారెడ్డి
- బాలీవుడ్ తారల నృత్యాలతో కనువిందు చేయనున్న వేడుకలు

03






## ఆర్ సిబి ఐపీఎల్ టైటిల్ గెలవకపోతే నా భర్తకు విడాకులిస్తా..!

మహా: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో ఎంతో మంది అభిమానులను కలిగి ఉన్నప్పటికీ, ఇప్పటివరకు ఒక్కసారి కూడా ట్రోఫీని గెలుచుకోలేకపోయింది. "ఈ సాల కప్ నమ్దే" (ఈసారి కప్పు మనదే) అనే నినాదంతో ప్రతి సీజన్‌లోనూ అభిమానులు ఎంతో ఆశగా ఎదురుచూస్తుంటారు. అయితే ఎపుడూ నిరాశే. ఈ ఏడాది ఎలాగైనా కప్ కొట్టాలనే కసి ఆర్ సిబి ఆటగాళ్లలో కనిపిస్తోంది. దీనిలో భాగంగానే ఓ లేడీ ఫ్యాన్ ప్రదర్శించిన ప్లకార్డు ఇప్పుడు నెట్టింట వైరల్‌గా మారింది. అందులో "ఆర్ సిబి కప్పు గెలవకపోతే నా భర్తకు విడాకులు ఇచ్చేస్తా" అని రాసి ఉంది. ఇది చూసి నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. ఈ ప్లకార్డ్‌పై కొందరు నెటిజన్లు ఫన్నీగా "డివోర్స్ ఇవ్వడానికి రెడీగా ఉండు" అని కామెంట్ చేస్తుండగా, మరికొందరు ఆమె భర్త అదృష్టవంతుడు అని సెటైరికల్ కామెంట్స్ చేస్తున్నారు. కొందరు ఇది కేవలం పబ్లిసిటీ స్టంట్ అని అభిప్రాయపడుతున్నారు.

## షాద్ నగర్ దాబాలో రూ.3 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత..

- సైబరాబాద్ పరిధిలో భారీగా హెరాయిన్ పట్టివేత
- ఒకటిన్నర కిలోల హెరాయిన్ స్వాధీనం
- షాద్‌నగర్‌లోని ఓ దాబాలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టు
- హెరాయిన్‌తోపాటు గంజాయి, ఓపీఎం డ్రగ్స్ పట్టివేత
- మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరిని పట్టుకున్న పోలీసులు

02



# కవిత.. తగ్గేదెలే

బీఆర్ఎస్ ను కాపాడేందుకే నా ప్రయత్నం

ఎట్టిపరిస్థితుల్లో బిజెపిలో విలీనం కానియ్య

అదే నా తపన అదే నా టార్గెట్.. మంచిర్యాల జిల్లాలో కవిత సంచలన వ్యాఖ్యలు

కవిత ఎపిసోడ్ టీకప్పులో తుఫానే మంత్రి పొంగులేటి

బండి సంజయ్‌ని తొలగించింది అందుకే టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్

బీజేపీలో ఇంటిదొంగలంతా ఒక్కటయ్యారు రాజాసింగ్ ఫైర్

**మంచిర్యాల, హైదరాబాద్, మహా**

తెలంగాణ పాలిటిక్స్ లో కల్వకుంట్ల కవిత సంచలనంగా మారారు. గత మూడురోజులుగా తెలంగాణ రాజకీయాలు కవిత చుట్టూ తిరుగుతున్నాయి. కవిత ఏం మాట్లాడినా ఆటం బాంబులా పేలుతోంది. మరోవైపు కేటీఆర్ శిబిరం నుండి కౌంటర్లు, కామెంట్లు పడుతున్నా తన దారి రహదారి అన్నట్లుగా ఆమె దూసుకుపోతున్నారు. బిజెపిలో బిఆర్ఎస్ ను విలీనం కాకుండా కాపాడమే తన లక్ష్యమని మరోసారి తేల్చిచెప్పారు. మంచిర్యాల జిల్లాలో పర్యటించిన ఆమెకు గులాబీజెండాలు స్వాగతం పలకకున్నా, పెద్ద ఎత్తున వచ్చిన జాగృతి కార్యకర్తలతో పర్యటనలో పాల్గొన్నారు.



**కవిత ఫటాఫట్**

బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేయొద్దనేది తన వాదన అని కల్వకుంట్ల కవిత అన్నారు. మంచిర్యాలలో ఆమె చిట్‌చాట్ గా మాట్లాడారు. బీజేపీతో పొత్తు పెట్టుకున్న ఏ పార్టీ బాగుపడలేదని ఆమె అభిప్రాయపడ్డారు. తను జైల్లో ఉన్న సమయంలోనే బీజేపీలో బీఆర్ఎస్‌ను కలుపుతామని చెప్పారని కవిత అన్నారు. కాగా బీజేపీలో బీఆర్ఎస్ విలీనాన్ని తను ఒప్పుకోనని కవిత స్పష్టం చేశారు. తను తన తండ్రి కేసీఆర్‌ను కలవాలని, ఆయనకు ఈ విషయాలు చెప్పాలని ప్రయత్నం చేశానన్న కవిత.. తండ్రిని కలిసే అవకాశం వచ్చింది కానీ కలవలేకపోయానన్నారు. ఇక పార్టీ విషయాలను తన తండ్రి పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌కు లేఖ వివరించడంలో తప్పులేదని మరోసారి స్పష్టం చేశారు. అలాంటిది తన లెటర్ బయటకు తెచ్చినవారిని పట్టుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

# బండి సంజయ్‌ని తొలగించింది అందుకే

## కవిత నిజాలు బయటపెడుతోంది

బీజేపీ, బీఆర్ఎస్ రహస్యంగా కుమ్మక్కయ్యాయి

హరీష్, ఈటల భేటీ అయ్యారు, కేసీఆర్ తో మాట్లాడారు

పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సంచలన వ్యాఖ్యలు

**మహా :** బీజేపీ, బీఆర్ఎస్ మధ్య రహస్య అవగాహన ఉందని, అందుకు అనుగుణంగానే పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఆరోపించారు. శుక్రవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావుల మధ్య రహస్య భేటీ జరిగిందంటూ బాంబు పేల్చారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య అంతర్గత సంబంధాలు నెలకొన్నాయని ఆయన ఆరోపించారు. "బీజేపీ, బీఆర్ఎస్ సయోధ్య గురించి కవిత ఇప్పుడు వాస్తవాలు బయటపెడుతున్నారు. బీఆర్ఎస్‌తో దోస్తీకి అడ్డుగా ఉన్నందునే బండి సంజయ్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించింది నిజం కాదా?" అని మహేశ్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ నేతలకు ప్యాకేజీలు అందుతున్నాయని స్వయంగా ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగే చెబుతున్నారని, ఆయన మాటలకు బీజేపీ పెద్దలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.



**కాళేశ్వరం విచారణపై హరీష్..ఈటల భేటీ**

శామీర్‌పేటలోని ఒక ఫామ్‌హౌస్‌లో బీజేపీ నేత ఈటల రాజేందర్, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీశ్‌రావు రహస్యంగా సమావేశమయ్యారని ఆరోపించారు. "ఆ ఇద్దరూ కలిసి కేసీఆర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. ఈటల రాజేందర్ మోదీ పార్టీలో ఉన్నారా? లేక కేసీఆర్ పార్టీలో ఉన్నారా? తేల్చుకోవాలి. కాళేశ్వరం కుంభకోణం నుంచి బయటపడేందుకే ఈటల రాజేందర్ ఇప్పుడు కేసీఆర్‌తో చేతులు కలుపుతున్నారు" అని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్, బీజేపీల మధ్య మైత్రి సంబంధాలను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బయట పెట్టారన్నారు.

# టీ కప్పులో తుపాన్

## కవిత ఎపిసోడ్‌పై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

కవిత నోరు విప్పాలి, వాస్తవాలు ప్రజలకు చెప్పాలన్న మంత్రి



**హైదరాబాద్:** బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఎపిసోడ్ టీ కప్పులో తుఫాన్ లాంటిదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొట్టిపారేశారు. ఒకరు ఆడమంటారు మరొకరు ఆడతారని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్కటి కాదు చాలా తప్పులు చేశారని... అన్నిటికి శిక్ష తప్పదని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ దగ్గర దెయ్యాలు ఉన్నాయని కవిత అంటున్నారని, ఆ దెయ్యాలు ఎవరో కవితనే చెప్పాలన్నారు. దేవుడు, దెయ్యాలు అంటున్న కవిత నోరు ఎందుకు విప్పడం లేదని ప్రశ్నించారు. కవిత నోరు విప్పాలనీ ఆమె ఏం చెబుతుందో వినాలని తాము కూడా చూస్తున్నామని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్‌కి బీజేపీతో బంధం ఉందని కవిత స్వయంగా చెప్పారని గుర్తుచేశారు. బీజేపీ ఎమ్మెల్యే కూడా ఈ విషయాన్ని అంగీకరించారని మంత్రి గుర్తు చేశారు. మాజీమంత్రి కేటీఆర్‌కు ఈడీ అంటే ఉత్సాహం ఎక్కువగా ఉందని అంటూ ఈడీ అధికారులు తన ఇంటికి ఎప్పుడూ రాలేదని... వారు తన ఇంటికి ఎందుకు రావట్లేదో.. కేటీఆర్ అడిగితే బాగుంటుందని చెప్పారు. ఢిల్లీలో బీజేపీ, బీఆర్ఎస్‌కు దోస్తానా ఉందంటూ కవితనే ఆ విషయం స్వయంగా చెబుతున్నారన్నారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌రెడ్డిని కలవడం లేదని ప్రతిపక్షాలు చెబుతున్నాయి.. కానీ అర్ధరాత్రయినా రాహుల్‌గాంధీని కలిసే చనువు రేవంత్‌రెడ్డికి ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ ప్రభుత్వంలోని భూభకాసురుల సంగతి త్వరలో తెలుస్తామని మంత్రి హెచ్చరించారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు ఎవరిని పిలవాలో తమ ప్రభుత్వం చెప్పదని, ప్రభుత్వమే చెప్పేది ఉంటే కేసీఆర్‌నే ముందు పిలవాలని చెప్పేవాళ్లమన్నారు. కాళేశ్వరంలో ఎల్ అండ్ టీ కంపెనీ కూడా ముద్దాయిగా ఉందని చెప్పారు. తప్పు చేసి దొరికి కూడా తండ్రి, కొడుకులు దబాయిస్తున్నారని ధ్వజమెత్తారు. కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ వచ్చిన తర్వాత తప్పుచేసిన వారిపై సీరియస్ యాక్షన్ ఉంటుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి హెచ్చరించారు.

# మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి

## కవిత వ్యాఖ్యలపై రఘునందన్ ఫైర్

బీజేపీ ఎదుగుదలను ఆపాలని కుట్రలు పన్నుతున్నారని ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందిస్తూ "చిట్‌చాట్‌లు ఎందుకు?.. ధైర్యముంటే ప్రెస్‌మీట్‌లు పెట్టండి. తప్పుడు వార్తలు రాయిస్తున్నారని చెప్పడం ఎందుకు? అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ తో మా పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ మాట్లాడలేదని తేల్చి చెప్పారు. చిట్‌చాట్‌ల పేరుతో మా పార్టీని వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి, మమ్మల్ని లాగొద్దు. బీఆర్ఎస్ గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుంది, 2004లో కాంగ్రెస్‌తో పొత్తు, 2009లో మహా కూటమి పేరుతో పలు పార్టీలతో పొత్తు పెట్టుకుందన్నారు. 2014లో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నది ఎవరు? బీఆర్ఎస్ తో బీజేపీ ఎప్పుడైనా పొత్తు పెట్టుకుందా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలో బీజేపీ బలం పుంజుకుంటోంది, కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటూ గెలవలేదు, ఆ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని ప్రజలు భావిస్తున్నారని రఘునందన్ రావు వ్యాఖ్యానించారు. బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటనే తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు.



కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత చెల్లని రూపాయి అయ్యారని పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబానికి ఏమీ దక్కలేదు, తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన 1200 మంది అమరులను పట్టించుకోలేదు, కేసీఆర్ కుటుంబం పదేళ్లు దోచుకుందని విరుచుకుపడ్డారు. హరీశ్‌రావు బీజేపీ కోవర్టు అయితే మంత్రివర్గం నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. బీఆర్ఎస్ బలహీనపడాలి అనుకునేవాళ్లే కవిత వెనక ఉన్నారన్నారు. ఆమె కొత్త పార్టీ పెడుతోందని నాకు సమాచారముందన్నారు. బీఆర్ఎస్‌కు అభ్యర్థులు లేక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదని విరుచుకుపడ్డారు. కోవర్టు పని చేసే వాళ్లు భాజపాలో ఉండరన్నారు.

# డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్

## కవిత ఎపిసోడ్ పై కిషన్ రెడ్డి

**మహా :** రాష్ట్ర రాజకీయాల్లో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత లేఖ వ్యవహారంపై కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి. కిషన్ రెడ్డి స్పందించారు. ఈ మొత్తం వ్యవహారాన్ని కేసీఆర్ కుటుంబానికి సంబంధించిన వ్యక్తిగత సమస్యగా అభివర్ణించారు. ఈ వ్యవహారంతో బీజేపీకి ఎలాంటి సంబంధం లేదని ఆయన స్పష్టం చేశారు. కవిత చుట్టూ నెలకొన్న వివాదాలపై కిషన్ రెడ్డి మాట్లాడుతూ, "ఇది పూర్తిగా డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్ మధ్య నడుస్తున్న సమస్య. వారి కుటుంబానికి సంబంధించిన వ్యవహారంలో, వాళ్లు ఆడుతున్న డ్రామాలో బీజేపీ భాగస్వామి కాదు, కాబోదు" అని తేల్చిచెప్పారు. ఈ అంశంపై బీజేపీ నాయకులు ఎవరూ స్పందించవద్దని కూడా ఆయన సూచించారు. తెలంగాణ ప్రజానీకానికి సైతం ఈ వివాదంతో ఎటువంటి సంబంధం లేదని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసేందుకు చర్చలు జరుగుతున్నాయన్న ప్రచారంపై కూడా ఆయన ఘాటుగా స్పందించారు. "అసలు ఎవరు ఎవరితో చర్చలు జరిపారో బహిరంగంగా వెల్లడించాలి" అని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి నిరాధార ప్రచారాలతో ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హితవు పలికారు.





# హరీష్‌కు కీలక బాధ్యతలు?

## కేటీఆర్ -కవిత పంచాయతీతో కేసీఆర్ నిర్ణయం

**హైదరాబాద్, మహా :** బీఆర్ఎస్‌లో కవిత సంచలనాలకు కేరాఫ్ గా మారగా, రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయి. ఉన్నట్టుండి సొంత పార్టీలో కవిత అసంతృప్తి వెల్లగక్కింది. దీంతో కేటీఆర్, కవితల మధ్య కేసీఆర్ సయోధ్య కుదర్చలేకపోతున్నారని సమాచారం. దీంతో పార్టీని చక్కబెట్టే బాధ్యతలు ట్రబుల్ షూటర్ హరీశ్ రావుకు అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది. కేసీఆర్‌తో వారంలో 4సార్లు హరీష్ భేటీ అయ్యారు. ఎర్రవెల్లి ఫాంహౌస్ గులాబీ బాస్‌తో హరీశ్ రావు మంతనాలు జరుపుతున్నారు. బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్, కవిత గొడవ హరీష్‌కు లాభం కానుందా అనే చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్‌లో కవిత వ్యవహారం సీరియస్ గా మారుతోంది. కేసీఆర్, కేటీఆర్ ఫోన్లను కవిత లిఫ్ట్ చేయడం లేదంటూ ప్రచారం జరుగుతోంది. తాజా రాజకీయ పరిస్థితులపై, కాళేశ్వరం నోటీసులపై వరుసగా కేసీఆర్, హరీశ్ సమాలోచనలు చేస్తున్నారు. కవిత అంశంపై కూడా ఇద్దరి మధ్య సీరియస్ డిస్కషన్ నడుస్తోంది. ఈ నేపథ్యంలో కేసీఆర్ షాకింగ్ డెసిషన్ తీసుకోవొచ్చని వినపడుతోంది.

# వాస్తవాల ప్రాతిపదికన పథకాలు తీసుకొస్తాం

## మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

బేగంపేటలోని సెస్ లో యంగ్ లైవ్స్ రౌండ్ - 7 నివేదిక విడుదల




**మహా :** విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం, నేర్చుకునే సామర్థ్యం, పని, కుటుంబ పరిస్థితులపై సెస్ సర్వే చేయడం అభినందనీయమని పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అన్నారు. బేగంపేటలోని సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ ప్రాంగణంలో శనివారం యంగ్ లైవ్స్ రౌండ్ 7 సర్వే నివేదికను మంత్రి విడుదల చేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ, సర్వే నివేదికలు విధాన రూపకల్పనలో ప్రభుత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. క్షేత్రస్థాయి అధ్యయనాల వల్ల ప్రభుత్వ విధానాల్లో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించుకోవచ్చన్నారు. తెలంగాణలో విద్య, వైద్యం, పౌష్టికాహారం కోసం తెలంగాణ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. పాఠశాలల్లో ప్రభుత్వ హాస్టళ్లలో మెరుగైన విద్యతో పాటు, మెరుగైన భోజన సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. సరైన పౌష్టికాహారం లేకపోతే విద్యార్థులు విద్య మీద దృష్టి సారించలేకపోతున్నారన్నారు. ఒక ఆదివాసి బిడ్డగా తనకు ఆకలి బాధ తెలుసన్నారు. అందుకే ఎక్కడ ఫుడ్ గ్యాప్స్ లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అమ్మాయిల్లో రక్తహీనతను నివారించేందుకు పోషకాలతో కూడిన చిక్కిల పంపిణీ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. సెస్ నిర్వహిస్తున్న సర్వేలకు, అధ్యయనాలకు కాంగ్రెస్ ప్రభుత్వం సహకారం పూర్తి స్థాయిలో ఉంటుందన్నారు. సెస్ ఇచ్చే వాస్తవాల ప్రాతిపదికన ప్రజా సంక్షేమం కోసం మరిన్ని పథకాలు తీసుకొస్తామన్నారు. సర్వేలు కేవలం సర్వేల కోసమే జరగకూడదని.. ప్రజల సమస్యలు, అభివృద్ధి ఆకాంక్షలు, విధానపరమైన లోటు పాట్లు తెలిపేలా సర్వేలు జరగాలని అన్నారు. వాస్తవాల ప్రాతిపదికన రూపొందిన సర్వేలను పూర్తిస్థాయిలో అధ్యయనం చేసి పథకాలను రూపొందిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

**మంత్రి ఔదార్యం**

ఫిట్స్‌తో బాధపడుతున్న వ్యక్త పట్ల మంత్రి సీతక్క మానవత్వాన్ని చూపారు. పంజాగుట్ట ఫ్లైఓవర్‌పై ఓ వాహనదారుడికి ఫిట్స్ వచ్చాయి. ఆ మార్గంలో వెళ్తున్న మంత్రి సీతక్క.. తక్షణమే స్పందించారు. తన వాహనాన్ని ఆపి అతని చేతిలో తాళం చెవులు పెట్టారు. అతను కోలుకునేదాకా మంత్రి సహాయపడ్డారు. అతను కుదుటపడే వరకు అక్కడే ఉండి ధైర్యం చెప్పి ఆ తరువాత సదరు వ్యక్తిని ఆస్పత్రికి పంపించారు. మంత్రి సీతక్క ఔదార్యాన్ని చూసిన ప్రతి ఒక్కరూ హ్యాట్సాఫ్ చెబుతున్నారు.

## కవిత పర్యటనపై
# బీఆర్ఎస్ నిఘా

**మంచిర్యాల, మహా:** కవిత పర్యటపై బిఆర్ఎస్ హైకమాండ్ అలర్ట్ అయింది. నేతలను కట్టడి చేసింది. ఎమ్మెల్సీ కవిత మంచిర్యాల జిల్లా పర్యటనపై బీఆర్ఎస్ అధిష్టానం పూర్తిస్థాయిలో నిఘా పెట్టింది. పార్టీకి సంబంధించి నేతలు ఎవరెవరు వెళ్తున్నారనే దానిపై ఆరా తీసింది. సొంత మీడియా ప్రతినిధులతో పర్యటన మొత్తాన్ని చిత్రీకరించాలని ఆదేశించింది. న్యూస్ అవసరం లేదని.. కవిత వెంట ఎవరెవరు ఉన్నారో వివరాలు ఇవ్వాలని ఆదేశించినట్లు తెలుస్తోంది. అయితే పార్టీకి సంబంధించి నాయకులు ఎవరూ కూడా కవిత పర్యటనకు హాజరుకాకుండా ఆమెకు షాకిచ్చారు. కవిత టీజీబీకేఎస్ గౌరవ అధ్యక్ష హోదాలో ఉన్న సమయంలో ఆమె వెంట తిరిగిన వందలాది మంది కార్మిక నేతలు, బీఆర్ఎస్ నేతలు ఎవరూ కూడా కవిత పర్యటనవైపు కన్నెత్తి చూడని పరిస్థితి కల్పించారు. మర్యాదపూర్వంగానూ నేతలు మొహం చూపలేదు. కేవలం దాసరి ఉష మాత్రమే కాసేపు వచ్చి వెళ్లినట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు కవిత పర్యటనకు దూరంగా ఉన్నారు. కేవలం జాగృతి కార్యకర్తలతో కలిసి మాత్రమే జిల్లాలో ఎమ్మెల్సీ పర్యటించారు. దీన్ని బట్టి బీఆర్ఎస్ నుంచి కవిత బయటకు వెళితే ఆమె వెంట ఎవరూ వెళ్లరన్న సంకేతం వెలువడినట్లైంది.

# షాద్ నగర్ దాబాలో రూ. 3కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

## సైబరాబాద్ పరిధిలో భారీగా హెరాయిన్ పట్టివేత

ఒకటిన్నర కిలోల హెరాయిన్ స్వాధీనం

షాద్‌నగర్‌లోని ఓ దాబాలో డ్రగ్స్ విక్రయిస్తున్న ముఠా గుట్టు రట్టు

హెరాయిన్‌తోపాటు గంజాయి, ఓపీఎం డ్రగ్స్ పట్టివేత

మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరిని పట్టుకున్న పోలీసులు


**షాద్ నగర్, మహా:** డ్రగ్స్‌ను ఎక్కడికి అక్కడ కట్టడి చేస్తున్నామని అధికారులు చెప్తున్నారు.. కానీ గ్రామ స్థాయిల వరకు డ్రగ్స్ వాడకం పెరిగిపోయిందని అధికారులు గుర్తించ లేకపోతున్నారు.. ఏకంగా జాతీయ రహదారుల వెంబడి ఉన్న దాబాలు హోటల్స్‌లో ఈ డ్రగ్స్ విచ్చలవిడిగా దొరుకుతుంది.. హైదరాబాద్ శివారు ప్రాంతంలోని దాబాలలో డ్రగ్స్ విచ్చలవిడిగా అమ్ముతున్నారు.. మధ్యప్రదేశ్‌కు చెందిన ఒక మార్వాడి కొన్నాళ్ల క్రితం షాద్‌నగర్ ప్రాంతానికి వచ్చి దాబా ఏర్పాటు చేసుకున్నాడు.. మధ్యప్రదేశ్ నుంచి పెద్ద మొత్తంలో డ్రగ్స్‌ని తీసుకువచ్చి తన కస్టమర్లకు అమ్ముతుండేవాడు. ఇటీవల కాలంలో సదరు దాబా యజమాని చనిపోయాడు. అయితే అందులో కుక్ గా చేరి చివరికి మేనేజర్ స్థాయికి చేరుకున్నారు.. డ్రగ్స్‌ను మధ్యప్రదేశ్ నుంచి తెప్పించి అమ్మడం మొదలు పెట్టాడు.. ఎవరికి ఎలాంటి డ్రగ్స్ కావాలన్నా ఈజీగా అమ్మేస్తున్నారు.. సైబరాబాద్ పోలీసులకు వచ్చిన సమాచారంతో దాబాపై నిఘా పెట్టి డ్రగ్స్ పట్టుకున్నారు.. ఏకంగా కిలోన్నార హెరాయిన్‌తో పాటు గంజాయి, ఓపియంతో పాటు మరికొన్ని రకాల డ్రగ్స్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. ఏకంగా డ్రగ్స్ సూపర్ మార్కెట్‌ను పెట్టేసి అమ్ముతున్నట్లు అధికారులు గుర్తించారు.. దాదాపు మూడు కోట్ల పైచిలుకు విలువచేసే డ్రగ్స్ ను అధికారులు స్వాధీన పరుచుకున్నారు.. దాబాలోని డ్రగ్స్ అమ్ముతుండగానే చూసి ఒక్కసారిగా అధికారులు అవ్వక్కయ్యారు. ప్రస్తుతం సైబరాబాద్ కమిషనరేట్ లో దీనికి సంబంధించిన వివరాలను మీడియాకు వెల్లడిస్తున్నారు.



# ఇదీ సంపాదనంటే..

## 24 గంటల్లో రూ.13600 కోట్లు.. ప్రపంచాన్ని షేక్ చేస్తున్న లబుబు

**మహా:** ఓ బొమ్మ ఇపుడు ప్రపంచాన్ని షేక్ చేస్తోంది. టాయ్ స్టోర్లలో అల్లర్లకు కారణమైంది. సెలబ్రిటీల ఫేవరెట్ గా మారింది. దాని సృష్టికర్త సంపదను అమాంతం పెంచేసింది. ఎంతలా అంటే 24 గంటల్లో రూ.13,600 కోట్లకు పైగా సంపాదించేంతలా దాని క్రేజ్ ఆకాశమే హద్దుగా సాగింది. చైనీస్ బొమ్మల కంపెనీ పాప్ మార్ట్ ఇంటర్నేషనల్ గ్రూప్ సీఈఓ వాంగ్ నింగ్ సంపద ఒక్క రోజులోనే 1.6 బిలియన్ డాలర్లు (రూ.13,600 కోట్లకు పైగా) పెరిగింది. ఆ సంస్థ సృష్టించిన 'లబుబు' బొమ్మలే ఇందుకు కారణం. విచిత్రమైన గ్రెమ్లిన్ ముఖంతో రూపొందించిన ఈ బుజ్జి బొమ్మల క్రేజ్ ప్రపంచాన్ని ఊపేసింది. దక్షిణ కొరియాకు చెందిన ప్రసిద్ధ గర్ల్ గ్రూప్ బ్లాక్‌పింక్ లీసా, రోస్, రిహన్నా, అనన్య పాండే వంటి చాలా మంది సెలబ్రిటీల దగ్గర ఈ లబుబు బొమ్మలు కనిపించాయి. లబుబు బొమ్మల క్రేజ్ ఎంతలా ఉందంటే.. ఈ బొమ్మల కోసం కస్టమర్లు గొడవపడటంతో పాప్ మార్ట్ యూకేలో ఇన్ స్టోర్ అమ్మకాలను నిలిపివేయాల్సి వచ్చింది. ఏప్రిల్ 2025 ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, వాంగ్ నింగ్ అమెరికాలో తన కంపెనీకి పెరుగుతున్న ప్రజాదరణ కారణంగా ఒక్క రోజులో 1.6 బిలియన్ డాలర్ల ధనవంతుడు అయ్యాడు. చైనా, అమెరికాల మధ్య వాణిజ్య ఉద్రిక్తతలు ఉన్నప్పటికీ, అమెరికన్లు లబుబు బొమ్మలను కొనడానికి గంటల తరబడి క్యూ కట్టారు.





# పదేండ్ల సినిమా పండుగ

## అందరికీ పంచేశారు

**బాహుబలి నుండి బలగం దాకా.. మహర్షి నుండి మహానటి దాకా**

**దశాబ్ది ఉత్తమ చిత్రాలకు అవార్డుల పంట**

**బాలయ్య, మణిరత్నం, విజయ్ దేవరకొండలకు అవార్డులు**

**2014-2023ల మధ్య అవార్డులు తేల్చేసిన తెలంగాణ సర్కార్**

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అభినందనల వెల్లువ**

పదేండ్ల పెండింగ్ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం తేల్చేసింది. 2014 నుంచి 2023 వరకు గద్దర్ అవార్డులను సినీ నటుడు మురళీమోహన్ శుక్రవారం ఉదయం వెల్లడించారు. 2014 సంవత్సరానికి గాను ఉత్తమ తొలి చిత్రంగా రన్ రాజా రాన్ ఎంపికైంది. బాలకృష్ణకు ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు వరించింది. నటుడు విజయ దేవరకొండకు కాంతారావు అవార్డు దక్కింది. ముఖ్యమంత్రి రేవంత్ ప్రత్యేక శ్రద్దతో సినిమా పరిశ్రమ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న అవార్డులకు మోక్షం లభించింది.

- మహా, హైదరాబాద్

| | | | | |
|---|---|---|---|---|
| **2014**<br>ఉత్తమ తొలి చిత్రం - రన్ రాజా రన్<br>ఉత్తమ రెండో చిత్రం - పాఠశాల<br>మూడో రెండో చిత్రం - అల్లుడు శీను | **2015**<br>ఉత్తమ తొలి చిత్రం - రుద్రమదేవి<br>ఉత్తమ రెండో చిత్రం - కంచె<br>ఉత్తమ మూడో చిత్రం - శ్రీమంతుడు | **2016**<br>ఉత్తమ తొలి చిత్రం - శతమానం భవతి<br>ఉత్తమ రెండో చిత్రం - పెళ్లిచూపులు<br>ఉత్తమ మూడో చిత్రం - జనతా గ్యారేజ్ | **2017**<br>ఉత్తమ తొలి చిత్రం - బాహుబలి-2<br>ఉత్తమ రెండో చిత్రం - ఫిదా<br>ఉత్తమ మూడో చిత్రం - ఘాజీ | **2018**<br>ఉత్తమ తొలి చిత్రం - మహానటి<br>ఉత్తమ రెండో చిత్రం - రంగస్థలం<br>ఉత్తమ మూడో చిత్రం - c/o కంచరపాలెం |
| **2019**<br>ఉత్తమ తొలి చిత్రం - మహర్షి<br>ఉత్తమ రెండో చిత్రం - జెర్సీ<br>ఉత్తమ మూడో చిత్రం - మల్లేశం | **2020**<br>ఉత్తమ తొలి చిత్రం - అల వైకుంఠపురంలో..<br>ఉత్తమ రెండో చిత్రం - కలర్ ఫొటో<br>ఉత్తమ మూడో చిత్రం - మిడిల్‌క్లాస్ మెలొడీస్ | **2021**<br>ఉత్తమ తొలి చిత్రం - ఆర్ఆర్ఆర్<br>ఉత్తమ రెండో చిత్రం - అఖండ<br>ఉత్తమ మూడో చిత్రం - ఉప్పెన | **2022**<br>ఉత్తమ తొలి చిత్రం - సీతారామం<br>ఉత్తమ రెండో చిత్రం - కార్తికేయ-2<br>ఉత్తమ మూడో చిత్రం - మేజర్ | **2023**<br>ఉత్తమ తొలి చిత్రం - బలగం<br>ఉత్తమ రెండో చిత్రం - హనుమాన్<br>ఉత్తమ మూడో చిత్రం - భగవంత్ కేసరి |

### ఇప్పటివరకు 1080 మంది భారతీయులను

# డిపోర్టు చేసిన అమెరికా

**భారత విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్**



**మహా :** అక్రమ వలసల అంశం పరిష్కారానికి భారత్ అమెరికాతో కలిసి పనిచేస్తోందని విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ పేర్కొన్నారు. జనవరి నుంచి ఇప్పటివరకూ అమెరికా ప్రభుత్వం మొత్తం 1080 మంది భారతీయులను స్వదేశానికి పంపించిందన్నారు. వీరిలో సుమారు 62 శాతం మంది కమర్షియల్ విమానాల్లో భారత్‌కు చేరుకున్నారని తెలిపారు. అక్రమంగా దేశంలోకి ప్రవేశించిన విదేశీయులకు సంకెళ్లు వేసి మరీ అమెరికా ప్రభుత్వం స్వదేశాలకు పంపించడం వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. ఇక హార్వర్డ్ యూనివర్సిటీ, ట్రంప్ ప్రభుత్వం మధ్య వివాదం గురించి కూడా విదేశాంగ శాఖ ప్రతినిధి స్పందించారు. స్టూడెంట్ వీసాలు, ఎక్స్చేంజ్ విజిటర్ వీసాలపై అమెరికా జారీ చేసిన మార్గదర్శకాలు తమ దృష్టికి వచ్చాయన్నారు. విదేశాల్లోని భారతీయుల భద్రతకే కేంద్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. ఈ విషయంలో జరుగుతున్న పరిణామాలను నిశితంగా గమనిస్తున్నామని పేర్కొన్నారు. వీసాల జారీ అనేది ఆయా దేశాల సార్వభౌమాధికారమని ఆయన వెల్లడించారు. అయితే, భారతీయ విద్యార్థుల దరఖాస్తులను మెరిట్‌గా పరిగణనలోకి తీసుకుని, సకాలంలో కోర్సుల్లో చేరేలా చర్యలు తీసుకుంటుందని తాము ఆశిస్తున్నట్టు తెలిపారు.

వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ప్రొఫైల్స్ పరిశీలించిన అనంతరం వీసాలు జారీ చేసే అంశాన్ని అమెరికా ప్రభుత్వం పరిశీలిస్తున్న వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వీసా ఇంటర్వ్యూలను తాత్కాలికంగా నిలిపివేయాలంటూ అమెరికా విదేశాంగ శాఖ మంత్రి మార్కో రూబియో ప్రపంచవ్యాప్తంగా ఉన్న అమెరికా ఎంబసీలను ఆదేశించారు. దీంతో, అమెరికా యూనివర్సిటీల్లో విదేశీ విద్యార్థుల అడ్మిషన్లు కష్టతరంగా మారాయి. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకూ ఎటువంటి వీసా ఇంటర్వ్యూలు ఉండవని మంత్రి రూబియో పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. ట్రంప్ ప్రభుత్వ ప్రయత్నాలకు కోర్టుల్లో చుక్కెదురవుతోంది.

### జమ్ముకశ్మీర్‌లో


# అభివృద్ధి ఆగదు

**కేంద్ర హోం మంత్రి అమిత్ షా**

**పూంచ్ జిల్లాలో పర్యటించిన షా**

**పాక్ దాడుల్లో దెబ్బతిన్న ప్రాంతాల పరిశీలన**

**ఏం జరిగినా జమ్ముకశ్మీర్ అభివృద్ధి ఆగదని స్పష్టం**



**మహా :** ఎలాంటి అవాంతరాలు ఎదురైనా, జమ్మూకశ్మీర్‌లో ప్రారంభమైన అభివృద్ధి కొనసాగుతుందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉద్ఘాటించారు. భారత్‌కు హాని తలపెట్టాలని చూసిన వారికి తగిన రీతిలో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. శనివారం పూంచ్ జిల్లాలో పర్యటించిన అమిత్ షా, పాకిస్థాన్ దాడుల్లో దెబ్బతిన్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ దాడుల్లో మరణించినవారి కుటుంబాలను పరామర్శించిన అమిత్ షా వారికి అండగా ఉంటామని భరోసా నిచ్చారు. అనంతరం బాధిత కుటుంబాల్లోని యువకులకు ఉద్యోగ నియామక పత్రాలను అందజేశారు. పాక్ దాడుల సమయంలో కశ్మీరీ పౌరులు, అధికారులు చూపిన ధైర్యం, దేశభక్తి దేశానికి మరింత బలాన్నిచ్చాయని అమిత్ షా పేర్కొన్నారు. దెబ్బతిన్న ప్రాంతాలకు కేంద్రం త్వరలోనే పునరావాస ప్యాకేజీ ఇవ్వనున్నట్లు ప్రకటించారు. దాడుల సమయంలో పౌరులను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో రాష్ట్ర అధికార యంత్రాంగం చురుకుగా పనిచేసిందని అమిత్ షా ప్రశంసించారు.

జమ్మూకశ్మీర్ అభివృద్ధి ఆగిపోవడం కానీ, నెమ్మదించడం కానీ జరగదని పేర్కొన్నారు. 2014లో ఎంత వేగంతో అభివృద్ధి ప్రారంభమైందో, అంతే వేగంతో కొనసాగుతుందని స్పష్టం చేశారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక బంకర్లు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారని, దాదాపు 9,500 పైగా బంకర్లు నిర్మించామన్నారు. బంకర్లు ఆ మూడు రోజుల్లో పౌరుల ప్రాణాలు కాపాడడంలో కీలక పాత్ర పోషించాయని వివరించారు. పెద్ద సంఖ్యలో మరిన్ని బంకర్లను భారత ప్రభుత్వం నిర్మిస్తుందని, వీటి సాయంతో ఏదైనా సమస్య వచ్చినప్పుడు ప్రజలను కాపాడగలమని అమిత్ షా అన్నారు.

**పాక్ కోలుకోవాలంటే చాలా ఏళ్లు పడుతుంది**

పాక్ దురాక్రమణలను సమర్థవంతంగా అడ్డుకున్న బీఎస్ఎఫ్‌ను అమిత్‌షా ప్రశంసించారు. బీఎస్ఎఫ్ దెబ్బకు జమ్మూకశ్మీర్ సరిహద్దుల్లోని 118 కిపైగా శత్రు స్థావరాలు ధ్వంసమయ్యాయని ఆయన అన్నారు. అంతేకాదు పాక్‌కు చెందిన నిఘా నెట్‌వర్క్‌ను బీఎస్ఎఫ్ కూల్చేసిందని, దానిని మరమ్మత్తు చేయడానికి నాలుగైదు సంవత్సరాలు పడుతుందని అమిత్ షా పేర్కొన్నారు. ఆపరేషన్ సిందూర్ తర్వాత అమిత్ షా మొదటిసారిగా జమ్మూకశ్మీర్‌లో రెండు రోజుల పర్యటన చేపట్టారు. జమ్ముకశ్మీర్ భద్రతా పరిస్థితిని, అమర్‌నాథ్ యాత్ర సంసిద్ధతను సమీక్షించారు. పాకిస్థాన్ దాడులకు గురైన వారిని పరామర్శించారు.

## బీఎస్ఎఫ్ గ్రేట్

**ఈ సందర్భంగా బీఎస్ఎఫ్‌ను అమిత్‌షా ప్రశంసించారు. బీఎస్ఎఫ్ భారతదేశపు మొదటి రక్షణ శ్రేణిగా పనిచేస్తుందని, ఎడారులు, పర్వతాలు, అడవులు సహా అత్యంత కఠినమైన భూభాగాల్లో అచంచలమైన అంకిత భావంతో బీఎస్ఎఫ్ పనిచేస్తోందని అమిత్ షా ప్రశంసించారు. భారత సరిహద్దులపై ఏ రకమైన దాడి జరిగినా, అది వ్యవస్థీకృతమైనా, అసంఘటితమైనా, రహస్యమైనా, బహిరంగమైనా సరే మొదట దానిని ఎదుర్కొనేది బీఎస్ఎఫ్ జవాన్లే అని అన్నారు. వారి శౌర్యం, త్యాగం ప్రశంసనీయమని అమిత్ షా కొనియాడారు.**

### కరాచీ ఎయిర్ పోర్టులో

# నీళ్లు లేవు

**మండిపడిన పాక్ నటి హీనా**

**మహా :** పాకిస్థానీ నటి హీనా బాయత్ కరాచీలోని జిన్నా అంతర్జాతీయ విమానాశ్రయంలో నెలకొన్న దుస్థితిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విమానాశ్రయంలోని వాష్‌రూమ్‌లలో కనీసం నీళ్లు కూడా అందుబాటులో లేకపోవడంపై ఆమె మండిపడ్డారు. దేశం 'యూమ్‌ఎతక్బీర్' వేడుకలు జరుపుకుంటున్న సమయంలో ఇలాంటి ఘటనలు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె సోషల్ మీడియాలో ఒక వీడియోను పోస్ట్ చేశారు. పాకిస్థాన్ 1998 మే 28న అణుపరీక్షలు నిర్వహించిన దానికి గుర్తుగా ప్రతి ఏటా మే 28న యూమ్‌ఎతక్బీర్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. "ఈ రోజు యూమ్‌ఎతక్బీర్. నేను కరాచీ అంతర్జాతీయ విమానాశ్రయంలో నిలబడి ఉన్నాను. పాకిస్థాన్ విజయాలను మనం వేడుకగా జరుపుకోవాల్సిన ఈ రోజున, ఇక్కడ ఏ ఒక్క వాష్‌రూమ్‌లోనూ నీళ్లు లేకపోవడం నేను చూస్తున్నాను. ప్రజలు నమాజ్ చేసుకోవాలన్నా, వారి పిల్లలను వాష్‌రూమ్‌లకు తీసుకెళ్లాలన్నా నీళ్లు లేవు" అని హీనా బాయత్ తన వీడియోలో ఆవేదన వ్యక్తం చేశారు. కరాచీ విమానాశ్రయం వంటి ముఖ్యమైన ప్రదేశాలలో, ప్రత్యేక దినాల్లో కూడా వాష్‌రూమ్‌లలో నీళ్లు లేకపోతే, ఇక దేశం గురించి గర్వపడటంలో అర్థం లేదని ఆమె అన్నారు. విమానాశ్రయాల్లోని వాష్‌రూమ్‌లలో నీటి కొరత వంటి ప్రాథమిక సమస్యలను విస్మరించి, కొత్త రైళ్లు, భారీ ప్రాజెక్టుల నిర్మాణంపై దేశాలు ఎలా దృష్టి సారిస్తాయని హీనా బాయత్ ప్రశ్నించారు. "మన విమానాశ్రయాలు, మన సంస్థలు, మన వ్యవస్థలు ఎందుకు ఇంతటి దుస్థితికి చేరుకున్నాయి? ఈ తప్పులను సరిదిద్దాల్సిన అవసరం ఉందని అంగీకరించడానికి ఎవరూ ఇష్టపడటం లేదు. పెద్ద పెద్ద ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు, కొత్త రైళ్ల గురించి చర్చలు జరుగుతున్నాయి, కానీ అదే సమయంలో అంతర్జాతీయ విమానాశ్రయాల వాష్‌రూమ్‌లలో కనీసం నీళ్లు కూడా ఉండటం లేదు. ఇది నిజంగా దురదృష్టకరం" అని ఆమె పేర్కొన్నారు.

# మిస్ వరల్డ్ ఫైనల్స్‌కు రంగం సిద్ధం

**నేటి సాయంత్రం హైటెక్స్‌లో అంగరంగ వైభవంగా తుది పోటీలు**

**హాజరవనున్న సీఎం రేవంత్ రెడ్డి సహా ప్రముఖులు**

**న్యాయనిర్ణేతలుగా సోనూ సూద్, మానుషి చిల్లర్, సుధారెడ్డి**

**బాలీవుడ్ తారల నృత్యాలతో కనువిందు చేయనున్న వేడుకలు**



హైదరాబాద్, మహా

మిస్‌వరల్డ్ గ్రాండ్ ఫినాలేకు ఘనంగా ఏర్పాట్లు

ప్రపంచ సుందరి పోటీలకు ఆతిథ్యం ఇచ్చేందుకు భాగ్యనగరం సర్వసన్నద్ధమైంది. మూడు వారాలుగా ఉత్కంఠభరితంగా సాగుతున్న మిస్ వరల్డ్ 2025 పోటీలు తుది అంకానికి చేరుకున్నాయి. శనివారం, మే 31న సాయంత్రం 6 గంటలకు హైటెక్స్‌లోని కన్వెన్షన్ సెంటర్‌లో ఈ వేడుకలు జరగనున్నాయి. ఈ కార్యక్రమం కోసం నిర్వాహకులు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. మిస్ వరల్డ్ ఫైనల్స్ కోసం ప్రధాన వేదికను అత్యంత ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు. ఇందుకోసం విదేశాల నుంచి వచ్చిన నిపుణులైన డిజైనర్లు అహోరాత్రులు శ్రమిస్తున్నారు. ఈ వేడుకల్లో బాలీవుడ్ తారలు జాక్వెలిన్ ఫెర్నాండేజ్, ఇషాన్ ఖట్టర్‌తో పాటు పలువురు ప్రముఖ నటీనటులు తమ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించనున్నారు.

ప్రపంచ దేశాల సుందరీమణులను ఒక్కచోటుకు చేరుస్తూ అద్భుతంగా సాగుతున్న మిస్ వరల్డ్ పోటీలు చివరి దశకు చేరాయి. అందాల పోటీలకు అద్భుతమైన ఆతిథ్యం ఇచ్చిన రేవంత్ సర్కార్ పర్యాటకానికి ప్రాచుర్యం కల్పించేలా ముద్దుగుమ్మలను రాష్ట్రంలో ప్రాముఖ్యత కలిగిన ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడి విశేషాలు వివరించింది. ఈనెల 10 న గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో వైభంగా ప్రారంభమైన72వ మిస్ వరల్డ్ పోటీలు శనివారంతో ముగియనున్నాయి. మొత్తం 108 దేశాల నుంచి పోటీదారులు పాల్గొన్నారు. ముగింపు వేడుకలకు హైటెక్స్‌లో ప్రభుత్వం ఘనంగా ఏర్పాట్లు చేసింది. శనివారం సాయంత్రం ప్రారంభం కానున్న ఉత్సవాల్లో సీఎం సహా పలువురు ప్రముఖులు పాల్గొననున్నారు. బాలీవుడ్ నటీనటులు, మాజీ ప్రపంచ సుందరీమణులు సైతం ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నారు. నాలుగు ఖండాలుగా పోటీల్లో పాల్గొన్న 108 మంది సుందరీమణుల్లో పలు ఫాస్ట్ ట్రాక్ పోటీల్లో గెలుపొందిన 16 మంది క్వార్టర్ ఫైనల్స్‌కి ఎంపికయ్యారు.

**తుది పోటీలకు వేళాయె**

హెడ్ టు హెడ్ ఛాలెంజ్, టాప్ మోడల్, బ్యూటీ విత్ పర్పస్, మల్టీ మీడియా, స్పోర్ట్స్, టాలెంట్ పోటీల్లో గెలుపొందిన పదహారు మంది నేరుగా క్వార్టర్స్‌లో స్థానం దక్కించుకున్నారు. వీరు కాక మరో 24 మంది వివరాలు ఫైనల్స్‌లోనే ప్రకటించనున్నారు. 150 దేశాలు మిస్‌వరల్డ్ పోటీలను ప్రత్యక్షప్రసారం చేస్తున్నాయి. ఆయా దేశాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న వారు ఫైనల్స్‌లో ర్యాంప్ వాక్ సహా వివిధ రకాల పోటీల్లో ప్రతిభ ఆధారంగా ఒక్కో ఖండం నుంచి ఐదుగురు చొప్పున 20 మందిని ఎంపిక చేస్తారు. తుది పోటీల్లో విజేతగా నిలిచిన వారికి ప్రస్తుత మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా కిరీటాన్ని అలంకరిస్తారు. ఫస్ట్, సెకండ్, థర్డ్ రన్నరప్‌లను న్యాయనిర్ణేతలు ప్రకటిస్తారు.

**న్యాయనిర్ణేతలుగా ప్రముఖులు**

ఈ ప్రతిష్ఠాత్మక పోటీలకు న్యాయనిర్ణేతలుగా ప్రముఖ నటుడు సోనూ సూద్, మేఘా ఇంజినీరింగ్ గ్రూప్ డైరెక్టర్ సుధారెడ్డి, 2017 మిస్ వరల్డ్ విజేత మానుషి చిల్లర్ వ్యవహరించనున్నారు. సేవా కార్యక్రమాలతో విశేష గుర్తింపు పొందిన సోనూ సూద్‌కు మిస్ వరల్డ్ సంస్థ ఈ ఏడాది మానవతావాది (హ్యూమానిటేరియన్) పురస్కారాన్ని అందించనుంది. ప్రతి ఏటా ఇచ్చే ఈ అవార్డును ఈసారి సోనూ సూద్ అందుకోనుండటం విశేషం.

**3500 మంది నేరుగా వీక్షించేందుకు వీలుగా**

3500 మంది నేరుగా కూర్చుని చూసేందుకు వీలుగా హైటెక్స్‌లో సీటింగ్ సిద్ధం చేశారు. పోటీల్లో బాలీవుడ్ స్టార్లు జాక్వెలిన్ ఫెర్నాండెజ్, ఇషాన్ కట్టర్ ఆడిపాడనున్నారు. 2017 మిస్ వరల్డ్ విజేత మానుషీ చిల్లర్ సందడి చేయనున్నారు. పోటీలకు జడ్జిగా వ్యవహరించనున్న ప్రముఖ నటుడు సోనూసూద్‌కి మిస్ వరల్డ్ లిమిటెడ్ హ్యూమానిటేరియన్ అవార్డు సైతం ప్రదానం చేయనున్నారు. మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్మన్ జూలియా మోర్లీ నేతృత్వంలో సోనూసూద్, సుధారెడ్డి, 2014మిస్ ఇంగ్లండ్ డాక్టర్ కెరీనా టుర్రెల్‌లు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించనున్నారు. మిస్ వరల్డ్ పోటీలను నేరుగా తిలకించేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపుతుండగా గ్రాండ్ ఫినాలేలో భద్రతాపరంగా ఎలాంటి లోటుపాట్లు లేకుండా కట్టుదిట్ట చర్యలు చేపట్టారు.

EDITORIAL సంపాదకీయం

# కవితా జ్వాలా



**- పి. విజయబాబు,**
**వ్యాసకర్త సీనియర్ సంపాదకులు**

**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత దారెటు? కెసిఆర్ మీటింగ్ గురించి, పార్టీలో పరిణామాలు గురించి కవిత తన తండ్రి అయిన బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ కి లేఖాస్త్రం సంధించడం , అది కాస్తా మీడియాకి లీక్ అవడం మీద ఆమె ఒక్కసారిగా భగ్గుమన్న సంగతి తెలిసిందే! అయితే ఇది టీ కప్పులో తుఫాను అనుకున్నారు. కానీ ఈ టీ కప్పులో తుఫాను అనుకున్నది చిలికి చిలికి గాలి వానగా మారుతుందా లేదు అన్నట్లయితే సకాలంలో కేసీఆర్ జోక్యంతో సద్దుమణుగుతుందా అనేది ఎవరికీ అంతు పట్టడం లేదు.. ఈ పరిణామాలు మాత్రం బీఆర్ఎస్ పార్టీలో అంతర్గత విభేదాలు బయటపడటానికి దారితీశాయి. ప్రత్యర్థులకి మంచి మసాలా దొరికినట్టు అయింది.**



**కవిత ఆవేదనకు కారణాలు:**
కుటుంబ రాజకీయాలు, వారసత్వం: కేసీఆర్ తన రాజకీయ వారసత్వాన్ని కేటీఆర్కు అప్పగించే ప్రయత్నాలు చేస్తున్నారని, పార్టీలో తనను పక్కన పెడుతున్నారని కవిత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేటీఆర్ నాయకత్వాన్ని తను అంగీకరించబోనని, బీఆర్ఎస్ కు కేసీఆర్ ఒక్కరే నాయకుడని స్పష్టం చేశారు. ఇది అన్నాచెల్లెళ్ల మధ్య ఆధిపత్య పోరుకు నిదర్శనంగా కనిపిస్తోంది.పార్టీలో పరిణామాలు, అధికార పార్టీ వ్యవహారాలు మొదలైన వాటికి సంబంధించి గత ఏడాది కాలంగా కేవలం కేటీఆర్ మాత్రమే పిలవడం తనను కించిత్తు ఈ వ్యవహారాల్లో పట్టించుకోకపోవడం తీవ్ర మనస్థాపానికి గురి చేసినట్టుగా తెలుస్తోంది.

పార్టీలో ప్రాధాన్యత లేకపోవడం: ఢిల్లీ లిక్కర్ స్కామ్లో జైలుకు వెళ్ళి వచ్చిన తర్వాత పార్టీలో తనకు సరైన ప్రాధాన్యత లభించడం లేదని కవిత భావిస్తున్నారు. ఆమె జైలులో ఉన్నప్పుడే తనపై కుట్రలు మొదలయ్యాయని, తన తండ్రికి రాసిన లేఖను కూడా లీక్ చేశారని ఆరోపించారు.జైల్లో ఉన్నప్పుడు బయటికి తీసుకురావడానికి బెయిల్ లాంటి వ్యవహారాలు అయితే చేశారు కానీ తన అరెస్ట్ నిరసిస్తూ పార్టీలో నిరసన కార్యక్రమాలు నిర్వహించడానికి తన పట్ల అటు కేడర్లు ఇటు తెలంగాణ సమాజంలో సార్భూతి రావడానికి సానుభూతి రావడానికి ఏమాత్రం ప్రయత్నం చేయలేదని ఆమె లో లోపల కొంతకాలంగా కుమిలిపోతున్నట్టు తెలుస్తోంది. దానికి తోడు పుండు మీద కారం చల్లినట్టు జైలు నుంచి బయటకు వచ్చాక తనను కొంతకాలం సైలెంట్ గా ఉండమన్నారనే వ్యాఖ్య కూడా అప్పట్లో బయటకు వినిపించింది. ఆ క్రమంలో కొన్ని వారాలపాటు నిశ్శబ్దంగా ఉన్న కవిత ,ఆ తర్వాత అమెరికా వెళ్లడం, అమెరికా నుంచి తన తండ్రికి రాసిన లేక లీక్ అవడం, దానిమీద ఆమె కస్సుమనడంతో ఆ పార్టీలో లోపల ,కుటుంబ సభ్యుల మధ్య విభేదాలు ఒక్కసారిగా బట్టబయలు అయ్యాయి.

బీజేపీతో విలీనం ఆరోపణలు: బీఆర్ఎస్ పార్టీని బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత సంచలన ఆరోపణలు చేశారు. దీనిని తాను వ్యతిరేకిస్తున్నానని, అందుకే తనపై పెయిడ్ ఆర్టిస్టులతో సోషల్ మీడియాలో దాడి చేయిస్తున్నారని ఆరోపించారు.టిఆర్ఎస్ లో బహిరంగ సభలో కెసిఆర్ కాంగ్రెస్ పార్టీ మీద విమర్శనాస్త్రాలు సంధించి చివరికి ముక్తాయింపుగా ఏదో ఒకటి రెండు మాటలు మాత్రమే బిజెపి గురించి మాట్లాడటం కూడా ఆమెకు రక్షించలేదు. బిజెపి మీద ఆమెకు వ్యతిరేకత దేనికి అంటే, తనని అరెస్టు చేసి జైలు పాలు చేసింది బిజెపి గనుక సహజంగా ఆ పార్టీ మీద కసితో ఆమె రగిలిపోతూ ఉంది. అయితే వ్యూహకర్త కెసిఆర్ పావులు కదపడంలో ఎప్పుడూ ఆవేశం ప్రదర్శించడం జరగదు. ఆయన అడుగులు వ్యూహాత్మకంగానే ఉంటాయి. కానీ కవిత బిజెపిని వ్యక్తిగతంగా టార్గెట్ చేయాలని నిర్ణయించుకోవటం ఆయనకు ప్రస్తుత పరిస్థితుల్లో మింగుడు పడని వ్యవహారం.
కేసీఆర్ మౌనం: ఈ మొత్తం వ్యవహారంపై కేసీఆర్ మౌనంగా ఉండటం కూడా కవిత ఆవేదనకు ఒక కారణం. కేటీఆర్ను పిలిచి మాట్లాడిన కేసీఆర్, తనను ఈరోజుకి పిలిచి మాట్లాడకపోవడం పైగా,, రాయబారులను పంపించడం ఆమెను మరింత బాధించిందని వార్తలు విన వస్తున్నాయి. కేసీఆరే వ్యక్తిగతంగా బుజ్జగించి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.
**కేసీఆర్ మౌనం వెనుక వ్యూహం:**
**కేసీఆర్ మౌనంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి:**

**నష్టనివారణకు :** పార్టీలో అంతర్గత విషయాలు బహిర్గతం కాకుండా, గందరగోళాన్ని నివారించడానికి కేసీఆర్ వ్యూహాత్మకంగా మౌనం పాటిస్తున్నారని కొందరు విశ్లేషిస్తున్నారు. ఈ వివాదంపై బహిరంగంగా స్పందించడం వల్ల మరింత నష్టం జరుగుతుందని ఆయన భావిస్తున్నారని సమాచారం.కాలేశ్వరం వ్యవహారం ఒక కొలిక్కి వచ్చి తను కొంత రిలీఫ్ పొందిన తర్వాతే తన వ్యూహాత్మక కార్యక్రమాలు ఉంటాయని అప్పటివరకు ఏదీ సీరియస్ గా పట్టించుకోకూడదు అని కేసీఆర్ నిర్ణయించుకున్నట్టుగా తెలుస్తోంది.
ఇదిలా ఉంటే మరొక అంశం కాస్త వాస్తవానికి దూరం అవుతుంది కానీ ఆ విషయాన్ని కూడా నూటికి నూరు శాతం కొట్టి పారవేయడానికి వీల్లేదని అంటున్నారు అదేమిటి అంటే బీసీ ఓటు బ్యాంకు ని కొల్లగొట్టే వ్యూహం.. ఆ వ్యూహం లో భాగంగా కేసీఆర్ అల్లుడు హరీష్‌రావును పార్టీలో చీలిక తీసుకురావడానికి ప్రయత్నించమనగా, అందుకు ఆయన నిరాకరించిన నేపథ్యంలో, ఇప్పుడు కెసిఆరే కూతురు కవిత ద్వారా మరో ప్రయోగం చేస్తున్నారని, ఆమె కొత్త పార్టీ పెట్టుకునేలా పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తద్వారా బీసీ ఓటు బ్యాంకును ఆకర్షించి, బీఆర్ఎస్కు మద్దతు కూడగట్టవచ్చనేది ఒక అంచనా. అయితే ఈ ఊహలకు అంత నిబద్ధత, వాస్తవికతకు దగ్గరగా ఉన్నట్టుగా అనిపించడం లేదు.
**పరిస్థితిని అంచనా వేయడం:**
క కాగా ధిక్కారస్రాన్ని కించి సహించలేని కేసీఆర్ సాక్షాత్తు తన కుమార్తె తన పార్టీని అల్లరి పాలు చేస్తూ ఉంటే ఈ మానవహించడమేమిటి అనేది కూడా చాలామందికి మింగుడు పడని విషయం. అయితే,కవిత వ్యాఖ్యలు పార్టీకి ఎంత మేరకు నష్టం చేస్తాయో అంచనా వేసి, ఆ తర్వాత తగిన నిర్ణయం తీసుకోవాలనే ఉద్దేశంతో కేసీఆర్ వేచి చూసే ధోరణి అవలంబిస్తున్నారని మరి కొందరు భావిస్తున్నారు.
**ఏం జరిగింది?**
పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఇటీవల క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న కేసీఆర్ కేటీఆర్ కి పార్టీ పగ్గాలు పూర్తిగా అప్పజెప్పినట్లయితే తన పార్టీలో భవిష్యత్తు శూన్యమే అనే ఒక అబద్ధతభావానికి కవిత వచ్చినట్టు చెప్పున్నారు. సరే దానికి ఆమె చెప్పే ఉదాహరణలు కూడా చాలా ఉన్నాయి. తన అన్నయ్య కేటీఆర్ చుట్టూ ఉన్న ఓ వర్గంపై అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఆమె మాటలలో "పార్టీ లోని కొంత మంది చుట్టుపక్కల వారు, ప్రజల కంటే వ్యక్తిగత లాభాలకే ముందుగానే ప్రాధాన్యం ఇస్తున్నారు" అనే మాటలు స్పష్టంగా కేటీఆర్ వర్గాన్ని ఉద్దేశించినవే అని అర్థమవుతుంది అందుకే కెసిఆర్ దేవుడు ఆయన చుట్టూ ఉన్నవి దెయ్యాలు అని ధ్వజమెత్తుతోంది కవిత.
**ఎందుకు ఈ తిరుగుబాటు?**
**రాజకీయ స్థానం కోల్పోయిన బాధ:**
తరచి చూస్తే, 2019 లో లోక్సభ ఎన్నికల్లో ఓటమి తర్వాత కవితకు పార్టీ లో ప్రాధాన్యం తగ్గినట్టే కనిపించింది. అప్పటి నుంచి పార్టీ మార్పుల్లో ఆమె పాత్ర చాలా వరకు తగ్గిపోయింది.అరెస్టు తర్వాత తన ప్రాముఖ్యం మరింత మసకబారింది. ఇదే ఆమెలో కుటుంబ రాజకీయాల్లో వారసత్వపోకడలు నిశితంగా పరిశీలిస్తే, తండ్రి తర్వాత ఎవరు పార్టీ పగ్గాలు చేపడతారు అన్న ప్రశ్నకి సమాధానం కేటీఆర్ అనేలా పార్టీ మార్పులు సాగడన్ని, కవిత తేలిగ్గా జీర్ణించుకోలేకపోయి ఉండవచ్చు.ఏది ఏమైనా తన సమర్థత మీద ఆమెకున్న విశ్వాసం తన అన్న కంటే తనే సమర్థురాలిని అనే విశ్వాసం బలంగా ఉంది ఆ క్రమంలో తనని పార్టీలో ఓ పనికిరాని పని ముట్టుగా ఉంచడాన్ని సహించలేక తనేమిటో రుజువు చేసుకోవాలని దానికి ఇదే సరైన సమయం అని ఆమె బయటకు వచ్చినట్టుగా తెలుస్తోంది. కాగా మరొక ఆసక్తికరమైన అంశం ఏమిటంటే ఆమె ఏకాకి కాదని ఇప్పటికే జాతీయ స్థాయి నాయకులతో ఆమెకు పరిచయాలు ఉన్నాయనే విషయాన్ని కూడా విస్మరించడానికి వీల్లేదని ఆమె సన్నిహితులు చెబుతున్న విషయం ఆసక్తికరవం ఏది ఏమైనా దీనికి స్వస్తివాక్యం ఎలా పలకాలి ఎప్పుడు పలకాలి అనేది మాత్రం ఒక కేసీఆర్ చేతిలోనే ఉంది.

# బంధాలేంటి.. బంధువులేంటి ?



**- గడ్డం కృష్ణ మూర్తి,**
**సీనియర్ జర్నలిస్ట్, అసోసియేట్ ఎడిటర్**

**రాజకీయాలకు బంధాలు, బంధుత్వాలు ఉండవని మరోసారి రుజువైంది. తండ్రి చాటు బిడ్డలుగా రాజకీయాల్లోకి అడుగు పెట్టి ఇప్పుడు ఆ తండ్రినే కదుగుతున్న 'ముత్యం' ఒక వైపు ఉంటే, అన్న వదిలిన బాణంగా రాజకీయ అరంగేట్రం చేసి ఆ అన్ననే గుచ్చుతున్న 'బాణం' మరో వైపు ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో చూస్తున్నాం. అయితే ఇక్కడ రెండు తెలుగు రాష్ట్ర రాజకీయాలలో కేసీఆర్ కుమార్తె కవిత, వైఎస్ఆర్ ముద్దుల కూతురు షర్మిల ఇద్దరు ఒకే రైలు మీద ప్రయాణిస్తున్నారు అనిపిస్తుంది. కానీ ఇక్కడ ఇద్దరు ప్రయాణించేది ఒకే రైలు అయినప్పటికీ పట్టాలు మాత్రం వేరు వేరు. ఎమ్మెల్సీ కవిత తన తండ్రి కేసీఆర్ పై తన అన్న కేటీఆర్ పై తన అభిప్రాయాన్ని కుండబద్దలు కొట్టారు.**



అలాగే ఈ సుదీర్ఘ ప్రెస్ మీట్ లో కవిత చేసిన రెండు ప్రకటనలు ఆమె భవిష్యత్ రాజకీయ విధానాన్ని చెప్పకనే చెప్పారు. తానెంటో తన సత్తా ఏంటో చూపిస్తానంటూనే, తనంత మొండి ఘట్ం లేరని, కేసీఆర్ కంటే మొండిఘటాన్ని అని తేల్చి చెప్పారు. నేను కేసీఆర్ నాయకత్వంలో మాత్రమే పని చేస్తానని తేల్చి చెప్పడంతో తన మనసులో ఏముందన్న విషయాన్ని నర్మగర్భంగా వెల్లడించారు. కేసీఆర్ నాయకత్వాన్ని తప్పా ఎవరి నాయకత్వాన్ని అంగీకరించబోనని పరోక్షంగా తన సోదరుడు కేటీఆర్ ను దిక్కరిస్తున్నట్లు స్పష్టం చేశారు. అంటే బీఆర్ఎస్ కు తన తండ్రి కానీ తాను కానీ నాయకత్వం వహిస్తామని చెప్పకనే చెప్పారు. అంతేకాకుండా కష్టకాలంలో కేసీఆర్ కు అండగా ఉండాల్సిన వారు అండగా ఉండటం లేదని, తాను తన స్వంత సంస్థ జాగృతి తరఫున పోరాటం చేస్తున్నామని గుర్తు చేస్తూ నాయకత్వం కోరుకునే వారిలో ఇప్పుడే ఎంత స్వార్థం ఉందో అన్న విషయాన్ని సమాజానికి తెలిపారు.

తండ్రి నాయకత్వాన్ని తప్ప మరొకరి నేతృత్వాన్ని అంగీకరించనని, స్వార్థంతో పని చేస్తున్న నేతలు కొందరు కష్టకాలంలో కేసీఆర్ కు అండగా ఉండలేదన్న రెండు రాజకీయ ప్రకటనలను పరిశీలిస్తే కవిత బీఆర్ఎస్ భవిష్యత్ నాయకత్వాన్ని నేరుగా టార్గెట్ చేస్తుందని స్పష్టంగా తేలిపోయింది. పార్టీలో కేసీఆర్ తరువాత స్థానం కేటీఆర్ దే అనేది పార్టీ ఆవిర్భావ వేడుకలో కేసీఆర్ అనధికారికంగా ప్రకటించేసారు. అంతేకాదు గత కొన్నాళ్ళుగా కేటీఆర్ తర్వాత బీఆర్ఎస్ పగ్గాలు కేటీఆర్ కే అన్న ప్రచారం కూడా జోరందుకుంది. ఇందుకు తోడుగా బీఆర్ఎస్ లో అన్నీ తానే అన్నట్లుగా కేటీఆర్ వ్యవహరిస్తున్నారు కూడా. కేసీఆర్ పదేళ్ళు అధికారంలో ఉండగా, మొదటి అయిదేళ్ళు కేటీఆర్ ప్రభావం అంతగా పార్టీపైనా, పాలనపైనా ఫడలేదు కానీ, ఆ తర్వాత ఐదేళ్ళు తీవ్రంగా పడింది. ఒక దశలో మంత్రులకూ అదేశాలివ్వడం, అధికారులను తన కనుసన్నల్ల ఉంచుకోవడం లాంటివి జరిగాయి. బీఆర్ఎస్ పాలనలో ఎక్కడ ఏ చిన్న సంఘటన జరిగినా క్షణాల్లో కేటీఆర్ స్పందించి సదరు శాఖకు చెందిన మంత్రి కంటే తానే ముందు ఆదేశాలివ్వడం లాంటివి కూడా అనేకం ఉన్నాయి.

బీఆర్ఎస్ 25 వసంతాల వేడుక సందర్భంగా పార్టీ ఏర్పాటు చేసిన అన్ని ఫ్లెక్సీలలో కేసీఆర్ కు సమానంగా కేటీఆర్ కు స్థానం కల్పించారు. దీనికి తోడు కేసీఆర్ కుమార్తె గా కవిత కు ఒక్క ఫ్లెక్సీ లో కూడా చోటు కల్పించలేదు. ఇదే కవితకు బీఆర్ఎస్ లో అభద్రతా భావాన్ని తీసుకువచ్చి ఉండవచ్చు. దీనికి తోడుగా గత కొంత కాలంగా బీఆర్ఎస్ లో చీలిక తప్పదు, దానికి కారణం హరీష్ రావు అవుతారు అంటూ తెలంగాణ రాజకీయాలలో పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. కానీ ఇప్పుడా చీలికకు కేసీఆర్ కుమార్తె కవిత కారణం అవ్వబోతున్నారా అనేలా నానాటికి పరిస్థితులు కేసీఆర్ చెయ్యి దాటి పోతున్నాయి. అయితే ఇక్కడ కవిత కేసీఆర్ నాయకత్వాన్ని తప్ప మరెవరి నాయకత్వాన్ని అంగీకరించను అంటూ బాహాటంగానే చెప్పడంతో, కేసీఆర్ దేవుడే కానీ ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నాయి అంటూ చెప్పిన మాటలో ఆ దెయ్యం మరెవరో కాదు అన్న కేటీఆరే నా అనే సందేహాలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. అమెరికా నుంచి హైదరాబాద్ కు వచ్చీ రాగానే ఎయిర్ పోర్టులో మాట్లాడిన కవిత సోదరుడిని టార్గెట్ గా చేసుకుని వ్యాఖ్యలు చేశారు, తర్వాతి క్రమంలో కేటీఆర్ విదేశాలకు వెళ్ళిన నేపథ్యంలో మరింత టోన్ పెంచిన కవిత వర్కింగ్ ప్రసిడెంట్ ను కేంద్రంగా చేసుకుని కీలక వ్యాఖ్యలు చేయడం సర్వత్రా చర్చనీయాంశంగా మారాయి. అంతేకాకుండా బీఆర్ఎస్ లో గత కొన్నాళ్ళుగా అంతర్గతంగా సాగుతున్న నాయకత్వ పోరాటం ఇప్పుడు ఫబ్లిక్ గా మారింది.

అయితే ఇక్కడ కవిత తన తండ్రిని దేవుడిగా అభివర్ణిస్తూ కేసీఆర్ మద్దతుదారుల అభిమానాన్ని, కేసీఆర్ మద్దతును ఆశిస్తున్నారు. అలాగే ఇటు షర్మిల కూడా తన తండ్రి రాజకీయాన్ని కీర్తిస్తూనే తన అన్న జగన్ ను టార్గెట్ చేస్తూనే ఉన్నారు. కానీ ఇక్కడ ఈ ఇద్దరి వాదనలు ఒకేలా కనిపించినప్పటికీ పరిస్థితులు మాత్రం పూర్తి భిన్నమైనవి. షర్మిల తండ్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రాణాలతో లేరు, కాబట్టి సజీవంగా లేని వారిపై రాజకీయ విమర్శలు చేస్తూ రాజకీయం చెయ్యడానికి ఎవరు ముందుకు రారు. హర్షించరు కూడా. ప్రత్యర్థి పార్టీల నేతలు సైతం మరణించిన వారిపై రాజకీయాలు చేస్తూ తమ గౌరవాన్ని తగ్గించుకోరు. వైస్సార్ జిల్లా పేరును వైస్సార్ కడప జిల్లాగా మారుస్తూ వైస్సార్ కు తగిన గౌరవం ఇచ్చి ఇందుకు సరైన నిర్వచనం ఇచ్చారు సీఎం చంద్రబాబు నాయుడు.

కానీ ఇక్కడ కవిత విషయంలో కేసీఆర్ రాజకీయాలలో యాక్టీవ్ గానే ఉన్నారు. ప్రస్తుతం తెలంగాణ లో ప్రతిపక్ష నాయకుడి హోదాలో కేసీఆర్ రాజకీయ ప్రస్థానం సాగుతుంది. అయితే కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉంటున్నప్పటికీ పార్టీ అధినేతగా అంతిమ నిర్ణయం ఆయనదే అన్నది నగ్నసత్యం. కాబట్టి కేసీఆర్ కు కవితా.? కేటీఆర్.? అనే ప్రశ్న ఉత్పన్నమైతే అందుకు కేసీఆర్ తన చర్యలతో బదులు చెపుతారు. కానీ షర్మిల విషయానికి వస్తే వైస్ రాజశేఖర్ రెడ్డి మరణించడంతో ఆమె రాజకీయ ఎదుగుదలకు తల్లి విజయలక్ష్మి సాయమందించారు. కానీ ఇక్కడ కవితకు ఆ అవకాశం లేదనే చెప్పాలి. ఇలా ఈ ఇద్దరు కూడా ఒకే గూటి పక్షులు మాదిరి కనిపించినా రెండు వేరు వేరు జాతులు గానే పరిగణించాలి. ఈ ఇద్దరి కథలో కవితకు, షర్మిలకు తండ్రి దేవుడే___అన్న రాక్షసుడే___అలాగే అటు కేటీఆర్, జగన్ దృష్టిలో చెల్లెల్లు కవిత, షర్మిల వీరిద్దరూ వెన్నుపోటుదారులుగానే మిగులుతారు. రాజకీయంలో అవకాశం, అదృష్టంతో పాటుగా రాజకీయ కుట్రలు కూడా తప్పదనేది ఈ సంఘటనలతో రుజువవుతోంది. యాదృచ్చికమే అయినప్పటికీ అటు షర్మిలా, ఇటు కవిత అటు షర్మిలా ఇద్దరూ తెలుగు రాష్ట్రాల వారు కావడ గమనార్హం. ఇప్పటికే ఏపీలో జగన్ కు రాజకీయ ప్రత్యర్థిగా సోదరి షర్మిల పని చేస్తున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఏ రకంగా ఆయననూ, ఆయన నిర్ణయాలను తూర్పార బట్టారో ఇప్పుడూ అదే తరహాలో విమర్శలను గుప్పిస్తున్నారు. భవిష్యత్ లో కాలం కలిసి రాకపోతే కవిత కూడా కేటీఆర్ ను ఆయన వ్యవహార శైలిని, నిర్ణయాలను తూర్పార పట్టబోతున్నారన్న సంకేతాలు ఇప్పటి నుంచే వెలువడుతున్నాయి. ఏది ఎటున్నప్పటికీ తండ్రులు దేవుళ్లు... సోదరులు దయ్యాలుగా మారడం తెలుగు రాష్ట్రాల రాజకీయాలలో సంచలనంగా మారింది.

**రచనలకు ఆహ్వానం**
ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.
మీ రచనలు పంపాల్సిన చిరునామా:
mahaapatrika@gmail.com
whatsapp- 74369 39999

# గునుగల్లులో ఇందిరమ్మ ఇండ్ల పనులు ప్రారంభం

**రంగారెడ్డి జిల్లా మహా:** ఇందిరమ్మ ఇండ్లను గునుగల్ గ్రామంలో భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. యాచారం మండలం, గునుగల్ గ్రామంలో, కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఇళ్లకు యాచారం ఎంపీటీ, హౌసింగ్ ఏఇ రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శి శోభారాణి, మాజీ వైస్ ఎంపీపీలు గజ్జి రామకృష్ణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమక్షంలో ముగ్గు పోసి నిర్మాణ పనులు చేపట్టడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం, ప్రజా పాలనలో పేదలకు 5 లక్షల రూపాయలతో సొంతింటి కల సాకారం చేస్తున్నందుకు హర్షం వ్యక్తం చేస్తున్నానని గజ్జి రామకృష్ణ యాదవ్ అన్నారు. లబ్ధిదారులు సకాలంలో ఇంటి



నిర్మాణ పనులు పూర్తిచేసుకుని అధికారుల సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాసాని బుచ్చిరెడ్డి, మచ్చ లక్ష్మణ్, కన్నా రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, రాకేష్, మహేష్, రాజు, చంటి పలువురు పాల్గొన్నారు.

# ప్రేమావతి పేట బస్తీ వాసుల రాకపోకల సమస్యను పరిష్కరించండి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి మొరపెట్టుకున్న బస్తీ వాసులు**

**రాజేంద్రనగర్, మహా:** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రేమావతి పేట్ బస్తీ వాసుల రాకపోకల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని శుక్రవారం బస్తీ వాసులు వెళ్లి కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. యూనివర్సిటీ ప్రధాన గేట్ ను మూసివేసి వేయడంతో మా బస్తీకి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నము. యూనివర్సిటీ వి సీ ఆల్దాస్ జానయ్య కావాలని కక్షపూరితంగానే గేటు మూసివేయడంతో ప్రేమవతి పేట బస్తీ వాసులకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. యూనివర్సిటీ గేటు నుంచి ప్రేమావతి పేట రాకపోకలకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంటనే స్పందించి విసి జానయ్య తో ఫోన్ లో మాట్లాడి ఉదయం సమయాల్లో బస్తీ వాసులకు ఇబ్బంది కలగకుండా గేట్లను తెరిచి ఉంచాలన్నారు. బస్తీ వాసులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో బస్తీ వాసులతో కలిసి వివిధ పార్టీ ల నాయకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కోరని దయానంద్, ధనుంజయ్, రాజు కుమార్,ఎడ్లకాడి సూర్యం, మల్లేష్ యాదవ్,మజ్జిగ నర్సింహా యాదవ్,మధుసూదన్ రెడ్డి, రవీందర్ ముదిరాజ్, బి.ఆర్.సుమన్,గుంటి సురేష్,అవునూరి బాబురావు, గోల్కొండ ఉపేందర్, భవానిదాస్,విశ్వనాధ్,విజయ్, హరినాధ్ , మహేష్, రామస్వామి,గోపి, సామెల్,గోపయ్య, భాస్కర్, శ్రీహరి,గౌతమ్, జనార్ధన్,సోలమన్, రాజలింగం, శంకరయ్య, యాదయ్య,సాయి,నరేష్,శ్రీశైలం,రాజి రెడ్డి, అక్షయ్,బెంజమేన్, దేవేందర్, సరస్వతి,మంకాల శారద, ఇందిరా,మణెమ్మ,అంశమ్మా,సక్కుబాయ్,తదితరులు పాల్గొన్నారు.



# టమాటా ట్రైల చాటున పశువుల అక్రమ రవాణా

**చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు**





**ఏటూరునాగారం,మహా ;** గుట్టు చప్పుడు కాకుండా టమాటా ట్రైల చాటున అక్రమంగా పశువులను తరలిస్తున్న ముఠా గుట్టును ఏటూరునాగారం పోలీసులు రట్టు చేశారు. మండలంలోని చిన్నబోయినపల్లి పోలీసుల ప్రత్యేక చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం చాకచక్యంగా పట్టుకున్నారు. ఏటూరు నాగారం పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోనీ ఏటూరు నాగారం,మంగపేట, వెంకటాపురం ఆయా పోలీస్ స్టేషన్లో పరిధిలో 256 మూగజీవాలు కబేలాలకు తరలిస్తుండగా వాటిని రక్షించి నిందితులపై కేసులను నమోదు చేసి. పశువులను భూపాలపల్లి జిల్లాలోని రాంపూర్ గోశాలకు తరలించడం జరిగిందనీ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ తెలిపారు.శుక్రవారం 13 పశువులు. 4 ఆవులు అక్రమంగా తరలిస్తుండడంతో పట్టుకొని కేసు నమోదు చేసి గోశాలకు తరలించడం జరిగిందన్నారు. ప్రత్యేక చెక్ పోస్ట్ ను ఏటూరు నాగారం ఏఎస్పి శివం ఉపాధ్యాయ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ప్రత్యేక చెక్ పోస్ట్ పనితీరు సిబ్బంది విధి నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. చెక్ పోస్ట్ సరిహద్దు దాటి ఎలాంటి అక్రమ రవాణా చేసిన ఊరుకునేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ములుగు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ఆదేశాల మేరకు ఏటూరునాగారం మండలంలోని చిన్న బోయినపల్లి వద్ద పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చెక్ పోస్ట్ ఏర్పాటు చేసి నిరంతరం నిఘ పెట్టీ అక్రమాలకు చెక్ పెట్టడం జరుగుతుందన్నారు. ప్రతి వాహనం పోలీస్సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి పంపించడం జరుగుతుందన్నారు. ఈమధ్య కాలంలో పోలీసుల కళ్ళుగప్పి గోవుల అక్రమ రవాణా జోరుగా సాగుతోందనీ ప్రచారం జరగడంతో ప్రత్యేకంగా దృష్టి సారించిన పోలీస్ యంత్రాంగం అప్రమత్తమై చర్ల కేంద్రంగా గో అక్రమ రవాణా జరుగుతూ హైదరాబాద్ కబేలాలకు మూగజీవాలను తరలించి గో మాఫియా ముఠా సొమ్ము చేసుకుంటుందని నమ్మదగిన సమాచారం మేరకు రంగంలోకి దిగిన పోలీస్ యంత్రాంగం మూగ జీవాల అక్రమ రవాణా పై ఉక్కు పాదం మోపడం జరుగుతుందన్నారు. పశువులఅక్రమ రవాణా, అక్రమ దందాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని ఎంతటి వారైనా చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని అక్షయపాత్రకు అప్పగిస్తే ఊరుకునేది లేదు

**మధ్యాహ్న భోజన కార్మిక సంఘం అధ్యక్షులు గణేష్**

**రాజేంద్రనగర్, మహా :** సి ఐ టి యు ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు నాయకులు మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో శుక్రవారం కలిశారు. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజన కార్మిక సంఘం మండల అధ్యక్షులు గణేష్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్రకు అప్పగించారాదు, ఎంతో కష్టపడి ఎన్నో అప్పులు చేసి పిల్లలకు వండి పెట్టి నానా ఇబ్బందులు పడి పిల్లలకు మాత్రం పౌష్టిక ఆహారమును స్కూళ్లలో అందించాము, ఇప్పుడు ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులను ఖాతరు చేయకుండా వాళ్ళ బ్రతుకులను ఆగం చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులను వదిలేసి అక్షయపాత్రకు అప్పగిస్తే కార్మికులు ఉరుకునేది లేదు ఎంతకైనా తెగించి పోరాటం చేస్తాము. నియోజకవర్గ ఎమ్మెల్యే మాకు అండగా ఉండి అక్షయపాత్రకు మధ్యాహ్న భోజనని అప్పగించరాదు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని అలాగే రాష్ట్ర ప్రభుత్వాన్ని కి మధ్యాహ్న భోజన కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నాముఈ కార్యక్రమంలో రాజేందర్, రాములు, కల్పన, జయమ్మ, లావణ్య, రజిత, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.



# రాజేంద్రనగర్‌లో దారుణం

**6 లక్షల కోసం కక్ష పెంచుకొని స్నేహితుడిని దారుణంగా హత్యచేసిన సిద్ది రెడ్డి**

**రాజేంద్రనగర్, మహా:** బుద్వేల్ లో ఒక వ్యక్తి చనిపోయి ఉన్నాడని పోలీసులకు సమాచారం రావడంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం. వరంగల్ కు చెందిన, సాయి కార్తీక్ ( 29) బీటెక్ చేశాడు రాజేంద్రనగర్ బుద్వేల్ లో నివాసం ఉంటు గోలి సోడా వ్యాపారిని సాగిస్తున్నాడ. పులివెందులకు చెందిన సిద్ధి రెడ్డి, సాయి కార్తీక్ ఇద్దరు నాలుగు సంవత్సరాల నుండి స్నేహితులుగాఉన్నారు. సాయి కార్తీక్ గోలి సోడా వ్యాపారాన్నకి సిద్ధి రెడ్డి 6 లక్షలు అప్పుగా ఇచ్చాడు. సిద్ధి రెడ్డి డబ్బుల కోసం ఎన్నోసార్లు అడిగిన సాయి కార్తీక్ డబ్బులు తిరిగి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నాడు, డబ్బులు అడిగితే బెదిరింపులకు దిగుతూ డబ్బుల విషయంలో ఇరువురు గొడవ పడేవారు. మొదటి భార్య ఇతని వల్ల విడిపోయింది, ఇచ్చిన 6 లక్షల రూపాయలు తిరిగి ఇవ్వడం లేదుని కక్ష పెంచుకొని అంత పథకం ప్రకారం, గురువారం అర్ధరాత్రి రూమ్ లో ముగ్గురు స్నేహితులు ఫుల్లుగా మద్యం సేవించారు. మద్యం మత్తులో ఇద్దరి మధ్య వాగ్వివాదం జరిగింది. అక్కడే ఉన్న సిలిండర్, కత్తితో సిద్ధి రెడ్డి సాయి కార్తీక్ పై దాడి చేయడంతో సాయి కార్తీక్ అక్కడికక్కడే మృతి చెందాడు.మరో స్నేహితుడు నవీన్ పై కూడా దాడికి ప్రయత్నం చేయడంతో నవీన్ అక్కడి నుంచి పారిపోయాడు, స్థానికులు సిద్ధారెడ్డిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్కు తరలించారు.



# కాసులాబాద్‌లో బడిబాట కార్యక్రమం



**షాద్ నగర్, మహా:** రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరి గూడ మండల పరిధిలోని కాసులాబాద్ గ్రామంలో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ యువత అధిక సంఖ్యలో హాజరై గ్రామంలో ఇంటింటికి తిరిగి చదువుల కలిగే ప్రయోజనాలను వివరించారు. ఈ సందర్భంగా యువ నేత ధీమ గణేష్ మాట్లాడుతూ... పాఠశాలకు సంబంధించినంత వరకు ఎటువంటి సమస్యలు ఉన్నా మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. పాఠశాలలో విద్యార్థులను చేర్పించడానికి కాసులాబాద్ యువకులు అందరూ కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు భాస్కర్ కు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు నరేష్, రమేష్, కృష్ణయ్య, నర్సిములు యువకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి పాకిస్తాన్ పై ఉన్న ప్రేమ భారత దేశ త్రివిధ దళాల పై లేదా


**రాజ్యసభ ఎంపీ లక్ష్మణ్**

**బాలపూర్ మహా:** ఉగ్రవాదుల పై భారత ప్రభుత్వం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం సందర్భంగా మీర్ పేట్,బడంగ్ పేట్ కార్పొరేషన్ ల ఆధ్వర్యం లో బిజెపి నాయకులు విజయ తిరంగా యాత్ర ను బడంగ్ పేట్ నుండి బాలాపూర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాజ్యసభ ఎంపీ డాక్టర్ కే లక్ష్మణ్,చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా రూలర్ అధ్యక్షుడు పతంగి రాజ్ గోపాల్ గౌడ్, మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. భారతదేశ శక్తిని ప్రపంచ దేశాలకు త్రివిధ దళాల పాకిస్తాన్ ఉగ్రవాదుల పై విజయవంతంగా దాడి చేసి నిరూపించారని లక్ష్మణ్ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ద్వంద నీతిని అవలంబిస్తూ సీఎం రేవంత్ రెడ్డి పాకిస్తాన్ కి మద్దతు ఇచ్చే విధంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ కి పాకిస్తాన్ పై ఉన్న ప్రేమ మన త్రివిధ దళాల పై నమ్మకం లేకపోవడం బాధాకరమని వ్యాఖ్యానించారు. త్రివిధ దళాలకు మద్దతుగా విజయ తిరంగా యాత్ర లో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని బీజెపి పార్టీ రాజకీయంగా వాడుకోవడం లేదని స్పష్టం చేశారు. బాలాపూర్ లో ఉన్న రోహింగలను, అక్రమ వలసదారులను ఈ ప్రభుత్వం గుర్తించి తరిమేయాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. వారి వల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లుతుందని ప్రభుత్వానికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి,ముఖేష్ ముదిరాజ్,బడంగ్ పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి,రామిడి వీరకర్ణ రెడ్డి,బీజేపీ సీనియర్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




# ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదని వ్యక్తి ఆత్మహత్య





**రంగారెడ్డి జిల్లా మహా:** తనకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వలేదు అంటూ చింతపట్ల గ్రామంలో ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రంగారెడ్డి జిల్లా యాచారం మండలం, చింతపట్ల గ్రామానికి చెందిన అశోక్(47) అనే వ్యక్తి, అప్లై చేసినా తనకి ఇందిరమ్మ ఇల్లు రాలేదంటూ మనస్థాపానికి గురై ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన ఆత్మహత్యకు పూర్తి బాధ్యత వహిస్తూ ప్రభుత్వమే ఆదుకోవాలని తన చేతిపై రాసుకోవడం జరిగింది. తమకు న్యాయం చేయాలంటూ గ్రామపంచాయతీ ముందు శవంతో బైటాయించిన మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆందోళనకు దిగారు. మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేయాలంటూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అక్రమ రిసార్ట్ నిర్మాణాల ఫిర్యాదుపై డీఎల్పీఓ తనిఖీలు

**అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి మహా:** జిల్లాలో రిసార్ట్ పేరుతో అక్రమంగా నిర్మాణాలు చేపట్టి, వాటిని అనేక రకాల ఫంక్షన్లకు అద్దెకు ఇస్తూ సొమ్ము చేసుకుంటున్న నిర్వాహకులు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు. దీనికి కొందరు అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అక్రమ నిర్మాణాలు ఏర్పడుతున్నాయి.

**హెచ్ఎండిఏ అనుమతులు..**

హెచ్ఎండిఏలో అనుమతులు తీసుకొని నిర్మాణాలు చేపట్టాల్సి ఉండగా, హెచ్ఎండిఏలో అనుమతులు తీసుకోవడానికి భారీ మొత్తంలో డబ్బు వెచ్చించాల్సి ఉంటుందని, గ్రామస్థాయి, మండల స్థాయి, అధికారులతో కుమ్మక్కై ఇలాంటి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇలాంటి అక్రమాలకు అధికారుల అండదండలు అందిస్తుండడంతో అక్రమ నిర్మాణాలు ఏదేచ్ఛగా కొనసాగుతున్నాయి.

**జిల్లా స్థాయి అధికారుల నిఘా...**

రాష్ట్రంలో రంగారెడ్డి జిల్లా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం కావడంతో, కొందరు అక్రమార్కులు గోరంత అనుమతులు తీసుకొని కొండంత నిర్మాణాలు చేపడుతున్నారు. ఇలాంటి రిసార్ట్ల పేరుతో అక్రమాలకు పాల్పడుతున్నారని, వాటిపై జిల్లా స్థాయి అధికారులు, అక్రమ నిర్మాణాలపై నిఘా పెట్టాలని, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.




**ఆరుట్ల గ్రామంలో అక్రమ రిసార్ట్ నిర్మాణం...**

రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం, ఆరుట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని 'తెలంగాణ అరకు రిసార్ట్' నిర్మాణ అనుమతుల విషయంలో ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యదర్శిపై వచ్చిన ఫిర్యాదు మేరకు డిఎల్పిఓ సాధన శుక్రవారం రిసార్టును సందర్శించారు. నిర్మాణ అనుమతుల విషయంలో విచారణ చేపట్టి, జిల్లా పంచాయతీ అధికారికి తెలుపుతామన్నారు. పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

ప్రేమావతి పేట బస్తీ వాసుల రాకపోకల

# సమస్యను పరిష్కరించండి

**ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి మొరపెట్టుకున్న బస్తీ వాసులు**

**రాజేంద్రనగర్, మహా :** మైలార్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ప్రేమావతి పేట్ బస్తీ వాసుల రాకపోకల సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని శుక్రవారం బస్తీ వాసులు వెళ్లి కలిసి తమ గోడును విన్నవించుకున్నారు. యూనివర్సిటీ ప్రధాన గేట్ ను మూసివేసి వేయడంతో మా బస్తీకి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నము. యూనివర్సిటీ వి సీ ఆల్దాస్ జానయ్య కావాలని కక్షపూరితంగానే గేటు మూసివేయడంతో ప్రేమవతి పేట బస్తీ వాసులకు రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది. యూనివర్సిటీ గేటు నుంచి ప్రేమావతి పేట రాకపోకలకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో వివిధ పార్టీల నాయకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ని కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఆయన వెంటనే స్పందించి విసి జానయ్య తో ఫోన్ లో మాట్లాడి ఉదయం సమయాల్లో బస్తీ వాసులకు ఇబ్బంది కలగకుండా గేట్లను తెరిచి ఉంచాలన్నారు. బస్తీ వాసులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో బస్తీ వాసులతో కలిసి వివిధ పార్టీ ల నాయకులు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో కోరని దయానంద్, ధనుంజయ్, రాజు కుమార్,ఎడ్లకాడి సూర్యం, మల్లేష్ యాదవ్,మజ్జిగ నర్సింహా యాదవ్,మధుసూదన్ రెడ్డి, రవీందర్ ముదిరాజ్, బి.ఆర్.సుమన్,గుంటి సురేష్,అవునూరి బాబురావు, గోల్కొండ ఉపేందర్, భవానిదాస్,విశ్వనాధ్,విజయ్, హరినాధ్ , మహేష్ , రామస్వామి,గోపి, సామెల్,గోపయ్య, భాస్కర్, శ్రీహరి,గౌతమ్, జనార్ధన్,సోలమన్, రాజలింగం, శంకరయ్య, యాదయ్య,సాయి,నరేష్, శ్రీశైలం,రాజి రెడ్డి, అక్షయ్,బెంజమేన్, దేవేందర్, సరస్వతి,మంకాల శారద, ఇందిరా,మణెమ్మ,అంశమ్మా,సక్కుబాయ్,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అనకాపల్లి జిల్లా ,పరవాడ ,మహా:** పరవాడ మండలం ఫార్మాసిటీలో సిఐటియు 55వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ముందుగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గని శెట్టి సత్యనారాయణ జెండా ఆవిష్కరణ చేసి గౌరవ వందనం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1970లో సిఐటియు ఏర్పడిన నాటి నుండి కార్మికుల హక్కుల రక్షణ కోసం కార్మిక సమస్యలపై పోరాడుతూ.. దోపిడీ లేని సమాజం కోసం నిరంతరం పని చేస్తున్నదని.కానీ నేటి మోడీ ప్రభుత్వం కార్మికుల రక్షణకు తూట్లు పొడిచే విధముగా నాలుగు కొత్త లేబర్ కోడ్స్ ను ప్రవేశ పెట్టడం జరిగిందని ,ఈ నూతన లేబర్ కోడ్స్ ,కార్మికుల హక్కులను హరించే విదముగా, పెట్టుబడిదారులకు లాభాలు చేకూర్చే విధంగా ఉన్నవని కావున ఈ లేబర్ కోడ్స్ కు వ్యతిరేకంగా జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెలో కార్మికులందరూ.. పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కే రమణ, సత్తిబాబు, జి చిట్టిబాబు, కే అప్పలరాజు, శేషు, తదితరులు పాల్గొన్నారు.



# రైతుల ఆకలిని తీరుస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ

**రంగారెడ్డి జిల్లా మహా:** ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ కి వచ్చే రైతులకు మర్కెట్ ఛైర్పర్సన్ యాట గీతా నర్సింహ ఆద్వర్యంలో 26 వ రోజు అన్న వితరణ కార్యక్రమం కొనసాగుతుంది. ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్ యార్డులోని కొనుగోలు కేంద్రానికి దాన్యం తీసుకు వస్తున్న రైతులకు 26 వ రోజు మధ్యాహ్నం భోజన వసతి కల్పించిన మార్కెట్ ఛైర్పర్సన్ యాట గీతా నర్సింహ్మా ముదిరాజ్. వేసవి నేపథ్యంలో రైతులకు సౌకర్యంగా ఉండేందుకు సొంత డబ్బుతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆమనగల్లు మార్కెట్ యార్డులో శుక్రవారం రోజు మార్కెట్లోని రైతులకి మార్కెట్ కమిటీ సూపర్ వైజర్ రాజ్యలక్ష్మి, కీచ్యా నాయక్, మార్కెట్ సిబ్బంది అన్నం వడ్డించారు. ఈ కార్యక్రమంలో వినోద్, శరత్, రాములు, గౌస్, మీడియా కన్వీనర్ కొప్పు విజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# అక్రమం గా వెలిసిన మదర్సాల పై చర్యలు తీసుకోవడంలో అధికారులు వెనుకడుగు ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించిన రామ కృష్ణారెడ్డి

**బాలాపూర్ మహా:** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లోని సుల్తాన్ పూర్ లో గ్రామం లో అక్రమంగా వెలిసిన మదర్స లను వెంటనే తొలగించాలని కార్పొరేషన్ అధ్యక్షుడు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. అక్రమంగా వెలిసిన మదర్స ల పై అనేక సార్లు ఫిర్యాదు చేసిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కమిషనర్, బాలాపూర్ ఎమ్మార్వో,బాలాపూర్ పోలీస్ స్టేషన్ లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్టు రామకృష్ణారెడ్డి తెలిపారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ మదర్స ల వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,భద్రతాపరమై సమస్య లు తలెత్తే అవకాశం ఉందని రామకృష్ణారెడ్డి తెలిపారు. వీరి ఆగడాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని వీరిని అరికట్టలసిన అవసరం అధికారుల పై ఉందని అన్నారు. అక్రమంగా వెలిసిన మదర్స లపై చర్యలు తీసుకోవడానికి అధికారులు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం తో బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధి లో ఇలాంటివి పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.



# ఐదేళ్లలో 50 శాతం ఉద్యోగాలు ఉఫ్!




ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వేగంగా విస్తరిస్తోన్న నేపథ్యంలో జాబ్‌మార్కెట్‌లో దీని ప్రభావం భారీగా ఉండనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. రానున్న రోజుల్లో దీని ప్రభావం ఇంతకు ముందు ఊహించిన దానికంటే చాలా తీవ్రంగా ఉంటుందని ఆంత్రోపిక్ సీఈఓ డారియో అమోది తెలిపారు. వచ్చే ఐదేళ్లలో 50 శాతం ఎంట్రీ లెవల్ వైట్ కాలర్ ఉద్యోగాలను ఏఐ ప్రభావితం చేయబోతుందని చెప్పారు. దాంతో నిరుద్యోగ రేటు 20 శాతానికి చేరుకుంటుందని అమోది అంచనా వేస్తున్నారు.

**ఉద్యోగాలపై ఏఐ ప్రభావం**

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఆటోమేషన్ ఇప్పటికే టెక్నాలజీ, ఫైనాన్స్, లా, కన్సల్టింగ్.. వంటి చాలా రంగాల్లోని ఉద్యోగులకు విఘాతం కలిగిస్తోంది. సంక్లిష్టమైన డేటా విశ్లేషణ, కంటెంట్ సృష్టి, చట్టపరమైన పరిశోధన చేసేలా మెషిన్ లెర్నింగ్ నమూనాలు, సాంప్రదాయకంగా ఇంటర్న్‌లు, జూనియర్ ఉద్యోగులు నిర్వహించే పనులను ఏఐ భర్తీ చేస్తోందని అమోది తెలిపారు. ఫలితంగా కంపెనీలు కొత్త గ్రాడ్యుయేట్లను నియమించుకోవడం తగ్గించాయని చెప్పారు. ముఖ్యంగా గతంలో వృత్తిపరమైన ఎదుగుదలకు కీలకంగా ఉన్న ఉద్యోగాల స్థానంలో రిక్రూట్‌మెంట్ గణనీయంగా పడిపోయిందని పేర్కొన్నారు. కొవిడ్ ముందు పరిణామాలతో పోలిస్తే పెద్ద టెక్ కంపెనీల్లో ఎంట్రీ లెవల్ నియామకాలు 50% పడిపోయాయని తెలిపారు. ఆటోమేషన్ వర్క్‌ఫ్లోలను క్రమబద్ధీకరిస్తుండడం, వ్యాపారాలకు నిర్వహణ ఖర్చులను తగ్గిస్తుండడంతో ఏఐ కీలకంగా మారిందన్నారు.

**మౌనం తగదు..**

భారీగా ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉన్నప్పటికీ ప్రభుత్వాలు నోరుమెదపడం లేదని అమోది చెప్పారు. ముఖ్యంగా యూఎస్ అడ్మినిస్ట్రేషన్ ఈ అంశంపై మౌనంగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. చైనాతో జరుగుతున్న ఏఐ రేసులో ఎదురుదెబ్బలు తగులుతాయనే భయంతో విధాన నిర్ణేతలు నష్టాలను అంగీకరించడానికి వెనుకాడుతున్నారని అంచనా వేశారు. ఏఐ ఆర్థిక వృద్ధికి ఆజ్యం పోస్తుందని, అదే సమయంలో లక్షలాది మంది ఉద్యోగాలకు ప్రమాదకరంగా మారుతుందని అమోది అభిప్రాయపడ్డారు.

**ఏం చేయాలంటే..**


ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివృద్ధి చెందుతున్న వేగాన్ని దృష్టిలో ఉంచుకుని దీన్ని ప్రభావాన్ని తగ్గించడం మానేసి ఈ మార్పులకు సిద్ధంగా ఉండడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని అమోది కోరారు. ఏఐ ఆధారిత ఉద్యోగాలకు అనుగుణంగా ప్రొఫెషనల్స్‌కు నైపుణ్యాలు పెంచుకునేందుకు వీలుగా రీస్కిల్లింగ్, అప్ స్కిల్ ప్రోగ్రామ్‌ల అవసరాన్ని నొక్కి చెప్పారు.

# ఏపీ, తెలంగాణలో జియో హవా


రిలయన్స్ జియో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సర్కిల్‌లో తన ఆధిపత్యాన్ని నిలుపుకుంది. ఏప్రిల్ 2025కిగాను ట్రాయ్ విడుదల చేసిన నివేదికలో జియో వైర్‌లెస్ మొబిలిటీ, వైర్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్, 5జీ ఫిక్స్‌డ్ వైర్‌లెస్ యాక్సెస్ (ఎఫ్‌డబ్ల్యూఏ) విభాగాల్లో సబ్‌స్క్రైబర్ల వృద్ధిని నమోదు చేసినట్లు తెలిపింది. అత్యంత పోటీ ఉన్న వైర్‌లెస్(మొబైల్) విభాగంలో అత్యధిక నెట్ సబ్‌స్క్రైబర్లను జోడించి టాప్‌లో నిలిచింది. మొత్తంగా ఏప్రిల్‌లో జియో 95,310 కొత్త సబ్‌స్క్రైబర్లను జోడించి, మార్చిలో 3,17,76,074 ఉన్న వినియోగదారులను 3,18,71,384కు పెంచుకుంది. ఎయిర్‌టెల్ 42,600 సబ్‌స్క్రైబర్లను పెంచుకుంది. బీఎస్ఎన్ఎల్ 1,715 సబ్‌స్క్రైబర్ల సాధారణ వృద్ధిని చూపింది. కాగా వోడాఫోన్ ఐడియా 9,058 మంది సబ్‌స్క్రైబర్లను కోల్పోయింది.

**జియో ఫైబర్**

రిలయన్స్ జియో వైర్‌లైన్ బ్రాడ్‌బ్యాండ్ సర్వీస్, జియో ఫైబర్, ఏపీ టెలికాం సర్కిల్‌లో ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ మార్కెట్‌లో దూసుకుపోతోంది. ఏప్రిల్‌లో జియో ఫైబర్ 54,000కి పైగా కొత్త సబ్‌స్క్రైబర్లను జోడించింది. దాంతో మొత్తం వైర్‌లైన్ సబ్‌స్క్రైబర్ బేస్‌ను సుమారు 1.66 మిలియన్లకు విస్తరించింది. ఈ వృద్ధి రేటు ఎయిర్‌టెల్ (సుమారు 18,000 సబ్‌స్క్రైబర్లు), బీఎస్ఎన్ఎల్ కంటే ఎక్కువ. జియో ఎయిర్‌ఫైబర్ తెలుగు రాష్ట్రాల్లో మార్కెట్ లీడర్‌గా నిలిచింది. ఏప్రిల్ 2025 నాటికి జియో ఎయిర్‌ఫైబర్ దేశవ్యాప్తంగా 6.14 మిలియన్ల సబ్‌స్క్రైబర్లను కలిగి ఉంది. ఏపీ సర్కిల్‌లో జియో ఎయిర్‌ఫైబర్ సబ్‌స్క్రైబర్ బేస్ జనవరి 2025లో 4,27,439 నుంచి ఏప్రిల్‌లో 5,23,000కి పెరిగింది. ఈ విభాగంలో 80%కి పైగా మార్కెట్ షేర్‌ను దక్కించుకుంది.




# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు



ఐటీ, మెటల్, ఆటో రంగాల్లో విస్తృత స్థాయి అమ్మకాల ఒత్తిడితో బెంచ్ మార్క్ ఇండియన్ ఈక్విటీ సూచీలు ఈ వారం చివరి సెషన్ లో నష్టాల్లో ముగిశాయి. శుక్రవారం బీఎస్ఈ సెన్సెక్స్ 182.01 పాయింట్లు (0.22 శాతం) క్షీణించి 81,451.01 వద్ద ముగిసింది. ఈ సూచీ 81,698.21 81,286.45 రేంజ్‌లో ట్రేడ్ అయింది. నిఫ్టీ 50 కూడా 82.90 పాయింట్లు (0.33 శాతం) క్షీణించి 24,750.70 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 50 ఈరోజు గరిష్టస్థాయి 24,863.95 వద్ద, ఇంట్రాడే కనిష్టస్థాయి 24,717.40 వద్ద నమోదయ్యాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ 100, నిఫ్టీ స్మాల్ క్యాప్ 100 వరుసగా 0.06 శాతం, 0.06 శాతం నష్టంతో ముగియగా, నిఫ్టీ పీఎస్‌యూ బ్యాంక్ ఇండెక్స్ మహారాష్ట్ర బ్యాంక్, యూకో బ్యాంక్ నేతృత్వంలో 2.88 శాతం లాభంతో స్థిరపడింది. నిఫ్టీ మీడియా, ఎంపిక చేసిన ఫైనాన్షియల్ సర్వీసెస్ మినహా ఎన్ఎస్ఈలోని మిగతా సెక్టోరల్ ఇండెక్స్‌లలన్నీ నష్టాల్లో ముగిశాయి. నిఫ్టీ ఐటీ, మెటల్ సూచీలు 1 శాతానికి పైగా నష్టపోయాయి. నిఫ్టీ ఆటో ఇండెక్స్ కూడా దాదాపు ఒక శాతం (0.98 శాతం) నష్టపోయింది. ఎన్ఎస్ఈలో ట్రేడైన 2,955 షేర్లలో 1,581 నష్టాల్లో ముగియగా, 1,299 షేర్లు లాభాలను అందుకున్నాయి. 75 షేర్లలో ఎలాంటి మార్పు లేదు. ఎన్ఎస్ఈ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.5.18 లక్షల కోట్లుగా ఉంది. 2025 మార్చి త్రైమాసికానికి కార్పొరేట్ ఆదాయాల తుది సెట్‌ను ఇన్వెస్టర్లు అంచనా వేయడం, క్యూ4 జీడీపీ గణాంకాల కోసం వేచి ఉండటం, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తాజా టారిఫ్ చర్యలతో ముడిపడి ఉన్న ప్రపంచ వాణిజ్య పరిణామాలను ట్రాక్ చేయడంతో మార్కెట్ సెంటిమెంట్ అప్రమత్తంగా ఉంది.

# క్రిప్టో విధానాలపై త్వరలో చర్చా పత్రం

క్రిప్టో ఆస్తులపై భవిష్యత్ విధాన నిర్ణయాలకు పునాది వేసే వివరణాత్మక చర్చా పత్రాన్ని రూపొందించే చివరి దశలో భారత్ ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. త్వరలోనే ప్రజలు, ఆర్థిక నిపుణుల ఫీడ్ బ్యాక్ కోసం ఈ చర్చా పత్రాన్ని విడుదల చేస్తామని విశ్వసనీయ వర్గాలు ధ్రువీకరించాయి. ఈ పత్రం రూపొందించేందుకు అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్), ఫైనాన్షియల్ స్టెబిలిటీ బోర్డు (ఎఫ్ఎస్‌బీ) సంయుక్తంగా అభివృద్ధి చేసిన సంశ్లేషణ పత్రం నుంచి వివరాలు తీసుకున్నట్లు తెలిసింది. వర్చువల్ డిజిటల్ ఆస్తులపై చర్చాపత్రానికి తుది మెరుగులు దిద్దుతున్నట్లు ఈ ప్రక్రియలో పాల్గొన్న సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇది పబ్లిక్ డొమైన్‌లోకి వచ్చిన తర్వాత క్రిప్టోపై భారతదేశం విస్తృత నియంత్రణ విధానాన్ని రూపొందించేందుకు తోడ్పడుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో కొందరు నిపుణులు క్రిప్టో విషయంలో భారత్ వైఖరిని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం 2022లో వర్చువల్ డిజిటల్ ఆస్తుల నుంచి వచ్చే లాభాలపై 30% పన్నును ప్రవేశపెట్టినప్పటికీ చట్టపరమైన గుర్తింపులో తేడాలున్నట్లు అభిప్రాయపడుతున్నారు. ఒకవేళ చర్చాపత్రంలోని అంశాలు అమల్లోకి వస్తే దేశంలో పనిచేస్తున్న అన్ని క్రిప్టో ఎక్స్ఛేంజీలు ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్‌లో వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని చెబుతున్నారు. గ్లోబల్ క్రిప్టో చర్చల్లో భారత్ ఇప్పటికే ప్రముఖ పాత్ర పోషించింది. జీ20 సదస్సులో గ్లోబల్ రెగ్యులేటరీ రోడ్ మ్యాప్‌ను ముందుకు తీసుకెళ్లడంలో కీలకంగా వ్యవహరించింది. ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంక్ గవర్నర్ల మద్దతుతో ఆ రోడ్ మ్యాప్ పర్యవేక్షణకు పిలుపునిచ్చింది. క్రిప్టో అసెట్ మార్కెట్లు రిస్క్‌తో కూడుకున్న నేపథ్యంలో ఎఫ్ఎస్‌బీ సిఫార్సులను న్యూఢిల్లీ జీ20 లీడర్స్ డిక్లరేషన్ కూడా ఆమోదించింది. గ్లోబల్ డిజిటల్ ఫైనాన్స్ గవర్నెన్స్‌లో భారత్ పాత్రను ఇది బలోపేతం చేసింది.





## దేశం-విదేశం | NATIONAL-INTERNATIONAL





# మహిళా సైనికులకు ఇన్ని ఆరోగ్య సవాళ్లు ఉంటాయా..?

**మహిళలు సైనిక శిక్షణలో చాలా రకాల ఫిట్‌నెస్ సమస్యలను ఎదుర్కొంటారట. చెప్పాలంటే మగవారి కంటే ఎక్కువ ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని చెబుతున్నారు నిపుణులు. ఎందుకంటే మహిళలకు ఉండే ప్రత్యేకమైన శారీరక ధర్మాల రీత్యా వారికి ఈ సమస్యలు అధికమని తెలిపారు. ఇప్పుడిదంతా ఎందుకంటే..గాజాపై ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ట్రైనింగ్‌లో మహిళా సైనికులు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు తెరపైకి వచ్చాయి. ఎందుకంటే ఇజ్రాయెల్ ఆర్మీ మహిళా సైనికులకు శిక్షణ ఇవ్వడం అర్ధాంతరంగా నిలిపేసింది. అసలు ఇజ్రాయెల్ ఆర్మీ ఆకస్మికంగా ఈ నిర్ణయం ఎందుకు తీసుకుంది..?. మహిళా సైనికులు శిక్షణ సమయంలో ఎదుర్కొనే ఆరోగ్య సవాళ్లు ఏంటి ..? అంటే..**

ఎందుకంటే.. ఇజ్రాయెల్ రక్షణ దళాలు ఆరోగ్య ప్రమాదాల దృష్ట్యా మహిళా సైనికులకు శిక్షణ ఇవ్వడం అర్థాంతరంగా నిలిపేశాయి. వైద్య నివేదిక ప్రకారం..వారికి శిక్షణ కొనసాగిస్తే మరిన్ని ఆరోగ్య ప్రమాదాలు ఎదుర్కొనాల్సి ఉంటుందని ఆరోగ్య నివేదిక పేర్కొంది. ఆ నేపథ్యంలోనే మహిళా సైనికులను వినియోగించే మహత్తర కార్యక్రమాన్ని ఇజ్రాయెల్ రక్షణ దళాలు(ఐడీఎఫ్) తక్షణమే నిలిపేశాయి. అలాగే శిక్షణ పొందిన మహిళలను శత్రు భూభాగంలో పదాతి దళాలకు పరికరాలు, ఆయుధ సామాగ్రిని అందించడం, గాయపడిన సైనికులను కోలుకునేలా సేవలందించడం తదితర విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ రక్షణ దళాలు స్పష్టం చేశాయి. ఈ పరిస్థితుల దృష్ట్యా మహిళా పదాతిదళ రిక్రూట్‌మెంట్‌ని కూడా నిలిపేసింది. ఇక ఈపాటికే ఆర్మీ కోర్సుల్లో ఉన్న మహిళలు సైన్యంలో కొనసాగాలి అనుకుంటే..కార్యాలయ విధుల్లో సేవాలందించాల్సి ఉంటుందని పేర్కొంది. ఇజ్రాయెల్ రక్షణ దళంలో పురుషులకు మహిళలకు సైనిక శిక్షణ ఒకేలా ఉంటుందని, కొన్ని విభాగాల్లో ఇద్దరికి మినహాయింపు ఉంటుందనేది సమాచారం. ఇదిలా ఉండగా హమాస్ నేతృత్వంలోని ఉగ్రవాదులు అక్టోబర్ 7, 2023న దక్షిణ ఇజ్రాయెల్ కమ్యూనిటీపై దాడి చేసి దాదాపు వెయ్యి మందికి పైగా ప్రజలను బలిగొన్నారు. ఆ నేపథ్యంలో ఇజ్రాయెల్ గాజాపై ప్రతీకార దాడులు నిర్వహిస్తోంది. ఇక వారం ప్రారంభంలోనే ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు హమాస్ గాజా చీఫ్ ముహమ్మద్ సిన్వర్ మరణాన్ని ప్రకటించారు.

**మహిళలకు సైనికులకు తలెత్తే ఫిట్‌నెస్ సమస్యలు:**

**శారీరక బలం ,దృఢత్వం:** సైనిక శిక్షణలో, మహిళలు పురుషులతో సమానంగా శారీరక బలం, దృఢత్వాన్ని సాధించవలసి ఉంటుంది. అయితే, చాలా మంది మహిళలు మగవారి కంటే తక్కువ కండర బలం, తక్కువ శారీరక సామర్థ్యం కలిగి ఉంటారు.

**కండరాల నొప్పి, గాయాలు:**

కఠినమైన శిక్షణలో, మహిళలు కండరాల నొప్పి, కండరాల గాయాలు, జాయింట్ సమస్యలు ఎదురవ్వుతుంటాయి.

**రుతుక్రమం:**

దీని కారణంగా మహిళలకు శిక్షణ సమయంలో ఫిట్‌నెస్ సమస్యలు వస్తుంటాయని చెబుతున్నారు నిపుణులు

**ఎలా అధిగమించాలంటే...**

మహిళా సైనికుల శారీరక దారుఢ్యానికి అనుగుణంగా శిక్షణ ఇవ్వడం. దాంతోపాటు తగిని విశ్రాంతి ఇచ్చేలా ట్రైనింగ్‌లో వెసులబాటు కల్పించాలి. కఠిన శిక్షణను తట్టుకునేలా పోషకాహారం ఇవ్వడం సకాలంలో వైద్య సహాయం అందుబాటులో ఉండటం. మహిళలు శారీరక పరిమితుల దృష్ట్యా తర్ఫీదు ఇవ్వడం వంటివి చేస్తే..మహిళలు పురుషులతో సమానంగా, విజయవంతంగా తమ ఆర్మీ ట్రైనింగ్‌ని పూర్తి చేయగలుగుతారని చెబుతున్నారు వైద్య నిపుణులు.

# మా నీరు మాకు కావాల్సిందే..

## సింధూ నదీ జలాల ఒప్పందంపై పాక్ ఆర్మీ చీఫ్

**ఇస్లామాబాద్:** పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాక్‌ను దెబ్బ కొడుతూ భారత్ తీసుకున్న నిర్ణయాల్లో సింధూ నదీ జలాల ఒప్పందం నిలిపివేత ఒకటి. ఆ ఒప్పందంపై పాకిస్తాన్ ఆర్మీ జనరల్ అసిమ్ మునీర్ స్పందించారు. సింధు జల ఒప్పందం (IWT) తన దేశానికి రెడ్ లైన్ అని అభివర్ణించారు. నీటి సమస్యపై ఇస్లామాబాద్ (పాక్ రాజధాని) ఎప్పటికీ రాజీపడదు' అని ప్రకటించారు. పాకిస్తాన్‌లో జరిగిన వివిధ యూనివర్సిటీల వైస్ ఛాన్సిలర్లు, ప్రిన్సిపల్స్, సీనియర్ ఉపాధ్యాయులు, విద్యావేత్తలతో జరిగిన సమావేశంలో అసిమ్ మునీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునీర్ మాట్లాడుతూ.. రెడ్‌లైన్ అనేది పాకిస్తాన్ నీరు. 24 కోట్ల పాకిస్తానీయుల కనీస హక్కు. ఈ విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీపడబోమంటూ భారత్ సింధూ నదీ జలాల ఒప్పందం నిలిపివేతపై గురించి ప్రస్తావించారు. గత నెల ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పాకిస్తాన్ ముష్కరులు అమాయకులైన టూరిస్టుల ప్రాణాలు తీశారు. ఈ దుర్ఘటనలో మొత్తం 25 మంది ప్రాణాలు కోల్పోయారు. అందుకు పాకిస్తాన్‌పై భారత్ ప్రతీకారం తీర్చుకుంది. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచిపోషిస్తున్న పాక్ ఆటకట్టించేందుకు ఆపరేషన్ సిందూర్‌ను చేపట్టింది. ఏప్రిల్ 7న పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదుల స్థావరాల్ని నేలమట్టం చేసింది. వందల మంది పాక్ ఉగ్రవాదుల్ని మట్టిలో కలిపింది. అదే సమయంలో భారత్ పాక్ మధ్య 1960లో సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందాన్ని నిలిపివేసింది. దీంతో పాకిస్తాన్‌లో నీటి యుద్ధాలు మొదలయ్యాయి. తాగేందుకు,వ్యవసాయం చేసేందుకు, నిత్యవసరాలకు వినియోగించుకునేందుకు నీరు లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నామంటూ పాక్ పౌరులు ఆవేదన వ్యక్తం చేస్తూ తీసిన వీడియోలో సోషల్ మీడియాలో వెలుగులోకి వచ్చాయి. ప్రభుత్వంపై అసమ్మతి మొదలైంది. ఆ అసమ్మతిని చల్లార్చేందుకు భారత్‌కు లేఖ రాసింది. తీవ్రంగా నీటి సమస్యను ఎదుర్కొంటున్నానమని, సింధూ జలాల విషయంలో భారత్ తీసుకున్న నిర్ణయంలో పునసమీక్షించుకోవాలని ప్రాధేయపడింది. భారత్ మాత్రం సున్నితంగా తిరస్కరించింది. పాకిస్తాన్ సీమాంతర ఉగ్రవాదానికి మద్దతు విరమించుకునే వరకు ఆంక్షలు కొనసాగుతాయని స్పష్టం చేసింది.



# ఇదంతా ట్రంప్‌పై ద్వేషంతో చేసిందే!

లిబరేషన్ డే సుంకాలకు లైన్ క్లియర్ అయినప్పటికీ.. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కోపం చల్లారలేదు. తన ప్రభుత్వం విధించిన సుంకాలు అమలుకాకుండా మాన్‌హట్టన్ ట్రేడ్ కోర్టు నిలుపుదల చేయడంపై ఆయన తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తీర్పు రాజకీయ పక్షపాతంతో కూడుకున్నదని, అధ్యక్షుడి అధికారాలను న్యాయమూర్తులు అణగదొక్కారని మండిపడ్డారు. ''అంతర్జాతీయ వాణిజ్యపు న్యాయస్థానం అమెరికాకు వ్యతిరేకంగా తీర్పు ఇచ్చింది. అదృష్టవశాత్తూ.. మాన్‌హట్టన్ వాణిజ్యపు న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను నిలుపుదల చేయాలని 11 మంది న్యాయమూర్తులతో కూడిన ఫెడరల్ సర్క్యూట్ కోర్టు ఆదేశించింది. అసలు ఆ ముగ్గురు న్యాయమూర్తులు(మాన్‌హట్టన్ బెంచ్) ఎక్కడి నుంచి వచ్చారు?. అమెరికాకు తీవ్ర నష్టం చేకూర్చే పనిని చేయడం వాళ్లకు ఎలా సాధ్యమైంది?. ఇదంతా ట్రంప్‌పై ద్వేషంతో చేసిందే. ఇది తప్పుడు చర్య. రాజకీయ పక్షపాతంతో కూడుకున్నదే'' అని ఆయన ఓ పోస్ట్ చేశారు. ఏప్రిల్ 2న లిబరేషన్ డే పేరుతో ట్రంప్ పలు దేశాలపై సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. అయితే ట్రంప్ తన అధికార పరిధిని అతిక్రమించారని, దేశ వాణిజ్య విధానం తన వెర్రి ఆలోచనలకు అనుగుణంగా పని చేయాలని కోరుకుంటున్నారంటూ అమెరికా అంతర్జాతీయ వాణిజ్య కోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై విచారణ జరిపిన మాన్‌హట్టన్ వాణిజ్య న్యాయస్థానం.. సుంకాల విధింపునకు కత్తెర వేసింది. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే అంతర్జాతీయ అత్యయిక ఆర్థిక అధికారాల చట్టం కింద అధ్యక్షుడికి ప్రపంచదేశాలపై ఆర్థిక ఆంక్షలు విధించే అవకాశం ఉంటుందని తేల్చిచెప్పింది. అయితే.. సుంకాలకు సంబంధించి ప్రస్తుతం పలు దేశాలతో చర్చలు జరుగుతున్నాయనే విషయాన్ని ట్రంప్ సర్కారు కోర్టు దృష్టికి తీసుకెళ్లింది. ఈ ట్రేడ్ డీల్స్‌ను ఖరారు చేసుకునేందుకు జులై 7 వరకు గడువు ఉందని, అప్పటి వరకు దీన్ని చాలా సున్నితమైన అంశంగా పరిగణించాలని కోర్టును కోరింది. కానీ, ట్రంప్ అడ్మినిస్ట్రేషన్ చేసిన అన్ని వాదనలను కోర్టు తిరస్కరించింది. ఈ క్రమంలో.. ''టారిఫ్ అధికారం వల్లనే ఇటీవల భారత్‌పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందాన్ని ట్రంప్ సాధించగలిగారు'' అని న్యాయధికారులు కోర్టుకు తెలిపారు. కానీ, ఈ వాదనలను కోర్టు తోసిపుచ్చింది.






# పోలీస్ కంప్లెయింట్ మూవీ నుంచి వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్ విడుదల

**హారర్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో సరికొత్త కాన్సెప్ట్**
**మూవీలో సూపర్ స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్**

సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఛాలెంజింగ్ రోల్స్ చేస్తూ ప్రేక్షకులకు దగ్గరైన నటి వరలక్ష్మి శరత్ కుమార్. బ్లాక్ బస్టర్ సినిమాలు చేసి స్టార్ రేంజ్ కు చేరిన వరలక్ష్మి శరత్ కుమార్.. తాజాగా తెలుగులో 'పోలీస్ కంప్లెయింట్' మూవీ చేస్తోంది. ఈ మూవీలోని వరలక్ష్మి శరత్ కుమార్ ఫస్ట్ లుక్ ను సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సినిమాలో పవర్‌ఫుల్ క్యారెక్టరైజేషన్‌తో పాటు, తొలిసారి ఆద్యంతం వినోదాన్ని కలిగించే పాత్రలో వరలక్ష్మి నటించడం విశేషం .ఈ చిత్రంలో సూపర్ స్టార్ కృష్ణ మీద స్పెషల్ సాంగ్ షూట్ చేసామని, అది సినిమాకే మెయిన్ హైలెట్ అని ఈ సందర్భంగా నిర్మాతలు తెలిపారు. ఈ చిత్రాన్ని ఎమ్మెస్కె ప్రమిదశ్రీ ఫిలిమ్స్, శ్రీ విష్ణు గ్లోబల్ మీడియా సంస్థల సంయుక్త బ్యానర్లలో సింగపూర్ బాలకృష్ణ, మల్లెల ప్రభాకర్ సంయుక్తంగా నిర్మిస్తుండగా, అఘోర (తెలుగు, తమిళం), ఆప్త, పౌరుషం, రాఘవ రెడ్డి, ఆదిపర్వం వంటి వినూత్న చిత్రాలను రూపొందించిన దర్శకుడు సంజీవ్ మేగోటి తెరకెక్కిస్తున్నారు. నవీన్ చంద్ర, కృష్ణ సాయి, రాగిణి ద్వివేది, రవిశంకర్, ఆదిత్య ఓం , అమిత్, దిల్ రమేష్, రాజశ్రీ నాయర్, సింగపూర్ బాలకృష్ణ, దుగ్గిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీహర్ష కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ సందర్భంగా దర్శకుడు సంజీవ్ మేగోటి మాట్లాడుతూ.. "సూపర్ స్టార్ కృష్ణ జన్మదినం సందర్భంగా ప్రధాన పాత్రలో నటించిన వరలక్ష్మి శరత్ కుమార్ కు సంబంధించిన ఫస్ట్ లుక్ ను లాంచ్ చేశాం. 'చైన్ రియాక్షన్ ఆఫ్ కర్మ' అనే కాన్సెప్ట్ ఆధారంగా తెరకెక్కిస్తున్నాం. మనం చేసే ప్రతి చర్యకి ఫలితంగా అదే తిరిగి మనకే వస్తుందని కాన్సెప్ట్ తో, హారర్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌లో సరికొత్తగా చూపించే ప్రయత్నం చేస్తున్నాం. ఈ చిత్రం షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది." అని చెప్పారు. నిర్మాతలు సింగపూర్ బాలకృష్ణ , మల్లెల ప్రభాకర్ మాట్లాడుతూ.., "వరలక్ష్మి శరత్ కుమార్ పోషిస్తున్న పాత్ర సినిమాకే హైలైట్‌గా నిలుస్తుంది. ఈ మూవీలో సూపర్ స్టార్ కృష్ణ మీద చేసిన స్పెషల్ సాంగ్ అందరికీ గుర్తుండిపోయేలా ఉంటుంది. ఈ సినిమాను భారీగా రూపొందిస్తున్నాం. యాక్షన్, హారర్, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ మేళవించి ప్రేక్షకులకు ఓ కొత్త అనుభూతిని అందించబోతున్న ఈ చిత్రానికి "పోలీస్ కంప్లెయింట్" అనే టైటిల్ ఫిక్స్ చేశాం. దర్శకుడు సంజీవ్ మేగోటి రచన, దర్శకత్వం బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు." అని చెప్పారు.

## ఆ రూమర్స్‌కి చెక్.. ఫ్యామిలీ అంతా ఒకేచోట




స్వతహాగా తమిళ హీరో అయినప్పటికీ సూర్యకు తెలుగులోనూ మంచి ఫాలోయింగ్ ఉంది. రీసెంట్ టైంలో మాత్రం 'కంగువ', 'రెట్రో' చిత్రాలతో నిరాశ పరిచాడు. ప్రస్తుతం వెంకీ అట్లూరితో ఓ మూవీ చేస్తున్నాడు. ఇవన్నీ పక్కనబెడితే కొన్నాళ్ల క్రితం సూర్య ఫ్యామిలీ గురించి అనుకోని కామెంట్స్ వినిపించాయి. కానీ ఇప్పుడు కూతురు గ్రాడ్యుయేషన్‌తో వాటన్నింటికీ చెక్ పెట్టినట్లయింది. తమిళంలో చాన్నాళ్లుగా సినిమాలు చేస్తున్న సూర్య.. తనతో పాటు కలిసి నటించిన జ్యోతికని 2006లో పెళ్లి చేసుకున్నాడు. ఆ తర్వాత ఈమె పూర్తిగా సినిమాలకు దూరమైంది. కూతురు దియా, కొడుకు దేవ్ కాస్త పెద్దోళ్లు అయిన తర్వాత నటిగా రీఎంట్రీ ఇచ్చింది. కొన్నాళ్ల క్రితం పిల్లల్ని పట్టుకుని జ్యోతిక.. ముంబైలోని తన తల్లిదండ్రుల దగ్గరకు వెళ్లిపోయింది. దీంతో లేనిపోని రూమర్స్ వచ్చాయి. జ్యోతిక ముంబైలో, సూర్య చెన్నైలో ఉంటున్నారని.. ఇరువురి మధ్య మనస్పర్థలు వచ్చాయనే కామెంట్స్ వినిపించాయి. కానీ తాజాగా కూతురు దియా గ్రాడ్యుయేషన్ వేడుకల్లో అటు సూర్య తల్లిదండ్రులు, ఇటు జ్యోతిక పేరెంట్స్ పాల్గొన్నారు. అందరూ ఒక్కచోట కనిపించడంతో ఇప్పటివరకు వినిపించిన మాటలన్నీ రూమర్స్ అని క్లారిటీ వచ్చేసింది. సూర్య కూతురు దియా వయసు ప్రస్తుతం 17 ఏళ్లు. ప్రస్తుతం ఇంటర్మీడియట్ (ప్లస్ టూ) పూర్తి చేసింది. త్వరలో పై చదువుల కోసం విదేశాలకు వెళ్తుంది. మరి తల్లిదండ్రుల్లా దియా కూడా ఇండస్ట్రీలోకి వస్తుందా లేదా అనేది చూడాలి. ప్రస్తుతం చూడటానికి మాత్రం హీరోయిన్లకు ఏ మాత్రం తీసిపోనంత అందంగా ఉంది. మరి జ్యోతిక.. తన కూతురి గురించి ఏం ఆలోచిస్తుందో చూడాలి?

## కోహ్లీ లైక్‌తో 20 లక్షలు మంది ఫాలో.. ఇంత ఖాళీగా ఉన్నారా: రకుల్

బాలీవుడ్ నటి అవ్‌నీత్ కౌర్(Avneet Kaur) ఫ్యాన్ పేజీలోని ఒక పోస్ట్‌ను క్రికెటర్ విరాట్ కోహ్లీ( Virat Kohli) లైక్ చేయడంతో ఆ వార్త సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వైరల్ అయింది. ఇప్పుడు దాని గురించి హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్( Rakul Preet Singh) మాట్లాడారు. దేశంలో మనం ఇంత కాళీగా ఉన్నామా అంటూ తనదైన స్టైల్లో కామెంట్ చేసింది. ఇలాంటి వాటిని ఎందుకు వైరల్ చేస్తారని ఆమె ప్రశ్నించారు. అవసరం లేని విషయాలకు ఎక్కువ సమయం కేటాయించడం ఎంతమాత్రం కరెక్ట్ కాదని సూచించారు. అవ్‌నీత్‌కౌర్ ఫ్యాన్ పేజీలోని ఒక ఫోటోను విరాట్ లైక్ చేయడంపై రకుల్ ఇలా చెప్పుకొచ్చారు. 'ఈ అంశం నన్ను చాలా బాధించింది. హమ్ బోహోత్ వేలే హై (మనమంతా ఇంత ఖాళీగా ఉన్నామా..) అనిపించింది. విరాట్ లైక్ వల్ల ఆమెకు(అవ్‌నీత్‌కౌర్) 20 లక్షల మంది ఫాలోవర్స్ కొన్ని గంటల్లోనే పెరిగారు. పొరపాటున లైక్ బటన్ ప్రెస్ అయిందని చెప్పినా కూడా పెద్ద సంఖ్యలో ఆమెను అనుసరించారు. ఇన్‌స్టాగ్రామ్‌లో ఒక్కోసారి మనం కూడా పొరపాటున స్నేహితులను అన్‌ఫాలో చేయడం జరుగుతుంది. ఇలాంటివి చాలా కామన్‌గా జరిగే అంశాలు. విరాట్ కూడా వివరణ ఇచ్చారు. కానీ, విరాట్ సెలబ్రిటీ కాబట్టి ఆయనకు నచ్చిన, నచ్చని అంశాలు అన్నీ వార్తలుగా మారిపోతున్నాయి. ఆయన వ్యక్తిగత విషయాలను కూడా ఇలా వైరల్ చేయడం చాలా విచారకరమైన విషయం. సోషల్ మీడియాలో చాలామంది సమయాన్ని వృథా చేస్తున్నారు.' అని ఆమె అన్నారు. ఆ అంశంపై కోహ్లీ వివరణ కూడా ఇవ్వడం జరిగింది. తన ఇన్‌స్టాగ్రామ్‌లోని ఫీడ్‌ను క్లియర్ చేస్తున్న క్రమంలో పొరపాటున లైక్ బటన్ ప్రెస్ అయి ఉండొచ్చని ఆయన చెప్పుకొచ్చారు. ఈ అంశంలో ఎలాంటి ఉద్దేశం లేదని కూడా చెప్పారు. అవసరంలేని ప్రచారాలు చేయకండని కూడా కోరారు.




# క్రీడా వార్తలు | SPORTS NEWS



## కేఎల్ రాహుల్.. నీ కమిట్‌మెంట్‌కు సలాం..!

ఐపీఎల్ 2025 ప్లే ఆఫ్స్‌కు చేరని జట్ల ఆటగాళ్లందరూ ప్రస్తుతం వారివారి పనుల్లో నిమగ్నమైపోయారు. ఇంగ్లండ్ పర్యటనకు ఎంపికైన భారత ఏ ఆటగాళ్లు ఇవాళ్టి నుంచి ఇంగ్లండ్ లయన్స్‌తో తొలి నాలుగు రోజుల అనధికారిక టెస్ట్ మ్యాచ్ ఆడుతున్నారు. ఇంగ్లండ్ పర్యటనలో భారత ఏ జట్టు రెండు నాలుగు రోజుల అనధికారిక టెస్ట్ మ్యాచ్‌లు ఆడుతుంది. ఆతర్వాత టీమిండియా ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ ఆడుతుంది. ఐపీఎల్ పూర్తయిన తర్వాత ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్‌కు ఎంపికైన టీమిండియా ఆటగాళ్లంతా ప్రాక్టీస్ మొదలుపెడతారు. కాగా, ఐపీఎల్‌లో తన జట్టు లీగ్ దశలోనే నిష్క్రమించిన తర్వాత ఖాళీగా ఉన్న ఢిల్లీ ఆటగాడు కేఎల్ రాహుల్ బీసీసీఐని ఓ విషయం కోసం అభ్యర్థించినట్లు తెలుస్తుంది. ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు ఎంపికై, ప్రస్తుతం భారత్‌లోనే ఉన్న రాహుల్ ఇంగ్లండ్ లయన్స్‌తో జరిగే రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్ కోసం తనను ఎంపిక చేయాలని బీసీసీఐని కోరాడట. ప్రస్తుతం భారత్‌లో వాతావరణ పరిస్థితులు ప్రాక్టీస్‌కు అనుకూలంగా లేకపోవడంతో (వర్షాలు) లయన్స్‌తో టెస్ట్ మ్యాచ్ తన ప్రాక్టీస్‌కు ఉపయోగపడుతుందని రాహుల్ భావిస్తున్నాడట. ఇందుకే తనను లయన్స్‌తో రెండో టెస్ట్ మ్యాచ్‌కు ఎంపిక చేయాలని బీసీసీఐని కోరాడట. ఈ విషయంపై స్పందించిన అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ రాహుల్‌కు రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్ ఆడేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందట. రాహుల్‌ను సోమవారం (జూన్ 2) లండన్‌కు బయల్దేరాల్సిందిగా ఆదేశించిందట. జాతీయ జట్టు తరఫున రాణించేందుకు రాహుల్ బీసీసీఐకి చేసిన విన్నపం గురించి తెలిసి భారత క్రికెట్ అభిమానులు ఫిదా అవుతున్నారు. రాహుల్ కమిట్‌మెంట్‌కు సలాం కొడుతున్నారు. స్టార్‌డమ్ ఉన్న ఇతర ఆటగాళ్లు ఖాళీ దొరికితే ఫ్యామిలీతో ఎంజాయ్ చేయాలని చూస్తారు. రాహుల్ మాత్రం తన దేశం తరఫున రాణించేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నాండంటూ కామెంట్లు చేస్తున్నారు. ఇంగ్లండ్ లయన్స్‌తో రెండో అనధికారిక టెస్ట్ మ్యాచ్ జూన్ 6 నుంచి నార్తంప్టన్ వేదికగా జరుగనుంది.

**ఇంగ్లండ్ లయన్స్‌తో టెస్ట్ మ్యాచ్‌లకు ఎంపిక చేసిన భారత-ఏ జట్టు..**

కరుణ్ నాయర్, రుతురాజ్ గైక్వాడ్, అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), యశస్వి జైస్వాల్, సర్ఫరాజ్ ఖాన్, నితీశ్ కుమార్ రెడ్డి, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కంబోజ్, తనుశ్ కోటియన్, హర్ష్ దూబే, ఇషాన్ కిషన్, కేఎల్ రాహుల్, ధృవ్ జురెల్, హర్షిత్ రాణా, మానవ్ సుతార్, తుషార్ దేశ్‌పాండే, ఖలీల్ అహ్మద్, ముకేశ్ కుమార్, ఆకాశ్‌దీప్

**ఇంగ్లండ్‌తో ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు భారత జట్టు**

శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), సాయి సుదర్శన్, కరుణ్ నాయర్, అభిమన్యు ఈశ్వరన్, యశస్వి జైస్వాల్, నితీశ్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, రిషబ్ పంత్, కేఎల్ రాహుల్, ధృవ్ జురెల్, జస్ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ, మహ్మద్ సిరాజ్, ఆకాశ్‌దీప్, అర్షదీప్ సింగ్, కుల్దీప్ యాదవ్

## ఉత్కంఠ పోరులో గుజరాత్‌పై ముంబై ఇండియన్స్ గెలుపు



ఐపీఎల్ 2025లో భాగంగా ఇవాళ (మే 30) జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్‌పై ముంబై ఇండియన్స్ 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. తద్వారా ముంబై రెండో క్వాలిఫయర్‌కు అర్హత సాధించగా.. గుజరాత్ ఇంటిబాట పట్టింది. ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ భారీ స్కోర్ చేసింది. రోహిత్ శర్మ (81), బెయిర్‌స్టో (47), సూర్యకుమార్ యాదవ్ (33), తిలక్ వర్మ (25) ఇరగదీయడంతో నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 228 పరుగులు చేసింది. ఆఖరి ఓవర్‌లో హార్దిక్ పాండ్యా (21 నాటౌట్) బ్యాట్ ఝులిపించాడు. మూడు సిక్సర్లు బాదాడు. గుజరాత్ బౌలర్లలో ప్రసిద్ధ్ కృష్ణ, సాయికిషోర్ తలో రెండు వికెట్లు తీయగా.. సిరాజ్ ఓ వికెట్ దక్కించుకున్నాడు. అనంతరం భారీ లక్ష్య ఛేదనలో గుజరాత్ ముంబై ఇండియన్స్ గుండెల్లో రైళ్లు పరిగెట్టించింది. ముఖ్యంగా సాయి సుదర్శన్ (80) ఆకాశమే హద్దుగా చెలరేగి ముంబై ఇండియన్స్ బౌలర్లకు చెమటలు పట్టించాడు. సాయి క్రీజ్‌లో ఉన్నంత సేపు మ్యాచ్ గుజరాత్ చేతుల్లో ఉండింది. అయితే సాయి ఔటయ్యాక పరిస్థితి మెల్లగా చేజారుతూ వచ్చింది. చివరి ఓవర్ వరకు పోరాడినా గుజరాత్‌కు విజయం దక్కలేదు. నిర్ణీత ఓవర్లలో ఆ జట్టు 6 వికెట్లు కోల్పోయి 208 పరుగులు చేయగలిగింది. గుజరాత్ ఇన్నింగ్స్‌లో సాయి సుదర్శన్‌తో పాటు వాషింగ్టన్ సుందర్ (48) రాణించాడు. శుభ్‌మన్ గిల్ ఒక్క పరుగుకే ఔట్ కాగా.. రూథర్‌ఫోర్డ్ 24, తెవాతియా 16 (నాటౌట్), షారుఖ్ ఖాన్ 13 పరుగులు చేశారు. ముంబై బౌలర్లలో బౌల్ట్ 2, బుమ్రా, గ్లీసన్, సాంట్నర్, అశ్వనీ కుమార్ తలో వికెట్ పడగొట్టారు. ముంబై ఇండియన్స్ జూన్ 1న జరిగే క్వాలిఫయర్ 2లో పంజాబ్ కింగ్స్‌తో తలపడుతుంది. ఆ మ్యాచ్‌లో గెలిచిన జట్టు జూన్ 3న జరిగే ఫైనల్లో ఆర్సీబీని ఢీకొంటుంది.

## వైభవ్ సూర్యవంశీతో ప్రధాని మోదీ ముచ్చట్లు



**పాట్నా:** యువ క్రికెట్ కెరటం, చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీతో ప్రధాని నరేంద్ర మోదీ ముచ్చటించిన ఫోటోలు ఇప్పుడు వైరల్ గా మారాయి. ఈరోజు (శుక్రవారం, మే 30వ తేదీ) ప్రధాని నరేంద్ర మోదీ బీహార్ పర్యటనలో భాగంగా పాట్నా ఎయిర్ పోర్ట్ లో కలిసిన వైభవ్ సూర్యవంశీతో సరదాగా మాట్లాడారు. తొలుత వైభవ్ సూర్యవంశీని ఆప్యాయంగా పలకరించిన మోదీ..క్రికెట్ కు సంబంధించిన విషయాలను ఆసక్తిగా అడిగి తెలుసుకున్నారు. పాట్నా ఎయిర్ పోర్ట్ లో మోదీని కుటుంబ సభ్యుల సమక్షంలో వైభవ్ సూర్యవంశీ కలిశారు. ఈ విషయాన్ని తన సోషల్ మీడియా అకౌంట్ 'ఎక్స్' ద్వారా వెల్లడించారు మోదీ. 'వైభవ్ సూర్యవంశీ భవిష్యత్ ప్రయత్నాలన్నీ విజయవంతం కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. అతడు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి, దేశానికి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నాను. నా ఆశీస్సులు అతడికి ఎప్పుడూ ఉంటాయి' అని మోదీ పేర్కొన్నారు. ఇదిలా ఉంచితే, వైభవ్ సూర్యవంశీ ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాడు. ఐపీఎల్ లో అరంగేట్రం ద్వారా సంచలన బ్యాటింగ్ తో మెరుపులు మెరిపిస్తున్న 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ.. ఒక్కసారిగా స్టార్ డమ్ తెచ్చుకున్నాడు. ఈ సీజన్ లో రాజస్తాన్ రాయల్స్ కు ప్రాతినిధ్యం వహించడం ద్వారా వైభవ్ సూర్యవంశీ తెరపైకి వచ్చాడు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com